S. దానియేల్ సంపత్ కుమార్
డోర్ నెం: 147, తిరునిలై కాలని,
విచూర్ పోస్ట్, చెన్నై-600103




*for books contact :*

**S.DANIEL SAMPATH KUMAR**
*No. 147, Thirunilai colony ,*
*vichoor post , chennai - 600 103*
*E-Mail : sdanielsampathkumar@gmail.com*
*Website : danielendtimebooksministry.org*
*Phone No :* 99419 74213 , 96001 71260

**Telugu**

# *The Spoken Word*

*by*

*WILLIAM MARRION BRANHAM*

# పక్షిరాజు తన గూడు రేపునట్లు

**(As The Eagle Stirreth Her Nest)**

పలుకబడిన మాటయే మూలవిత్తనం

# పక్షిరాజు తన గూడు రేపునట్లు
## (As The Eagle Stirreth Her Nest)

ద్వితీయోప దేశాకాండము నందు 32 వ అధ్యాయము 11 వ వచనములో ఇలాగున మనము చదువగలము. "పక్షిరాజు తన గూడు రేపి తన పిల్లల పైని అల్లాడుచూ రెక్కలు చాపుకొని వాటిని పట్టుకొని తన రెక్కల మీద వాటిని మోయు నట్లు. . . "

నేను వెలుపలి ప్రాంతములలో తిరుగు వ్యక్తిగా ఉండుట వలన, ఎందుకు దేవుడు తన స్వాస్థ్యమును ఒక పక్షిరాజుకు పోల్చుచున్నాడని ఆశ్చర్యపడు చుందును. నా మొదటి బైబిలు ప్రకృతిగా ఉన్నందున, నేను దానిని ఎక్కువగా ప్రేమించుదును. మీరు ఆయనను చూచుటకు ఇష్టపడుచున్న యెడల, ప్రకృతిలో దేవుని చూడ గలరు. ఎందుకనగా దేవుడు దాని సృష్టికర్తగా ఉన్నాడు.

నేను ఆ గొప్ప పక్షులను చూచాను. అవి నివాసము చేయు స్థలము. ఎత్తైన పర్వతములపై యున్నందున, నేను ఆ అనుభవమును పొంది యున్నాను. ఆవుల మందలను పరామర్శించు అధికారిగా ఉండినందునను వాటిని బైబిలుకు అన్వయించి చదువుట వలనను అది నాలో నుండి తొలగి పోలేదు. నేను బయటి ప్రాంతములను

ఎంతో ఇష్టపడుదును. ఆ విధముగా దేవుడు తన ప్రపంచములో ఏలాగు సంచరించు చున్నాడో గమనించెదను.

దేవుని స్వాస్థ్యము ఒక గొప్ప పక్షిరాజుకు పోల్చబడి యున్నది. నేను చదువు చుండగా పాలస్థీన దేశమందు 40 రకముల పక్షిరాజు తెగలున్నట్లు చదివాను. పక్షిరాజు (Eagle) అనగా తన ముక్కుతో ఆహారమును తీసికొనునదియని అర్థము. దేవుడు ఏ విధముగా తన వాక్యమును నోటితో పోషించు చున్నాడో దానిని తెలుపు ఒక అందమైన సాదృశ్యముగా ఉన్నది.

"మనుష్యుడు రొట్టె వలన మాత్రము కాదు గాని దేవుని నోటి నుండి వచ్చు ప్రతి మాట వలన జీవించును." తన పిల్లలను తన వాక్యముతో పోషించు పక్షిరాజుగా ఆయన ఉన్నాడు. దేవుడు తన ప్రవక్తలను ఎల్లప్పుడు పక్షిరాజుకు పోల్చడము మనము చూచుచున్నాము. ఆయన కూడ తనను ఒక పక్షిరాజుకు పోల్చుకొనుచున్నాడు. ఆయన యెహోవా పక్షిరాజుగా ఉన్నాడు. మనము ఆయన యొక్క పక్షిరాజు పిల్లలముగా ఉన్నాము. ఆయన యొక్క చిన్న పిల్లలము. ఆయనే తన నోటితో మనలను పోషించుట లేదా? మనుష్యుడు రొట్టె వలన మాత్రము కాదు గాని దేవుని నోట నుండి వచ్చు ప్రతి మాట వలన జీవించును. ఆయన పిల్లలమైన మనలను దేవుడు తన వాక్యముతో పోషించుచున్నాడు. అది ఆయన పలుకబడిన మాటగా ఉన్నది.

నేను అనేక పర్యాయములు, మాంసముతోను, కోడి మాంసముతోను భోజనము చేసి యున్నాను. అయితే దేవునితో ఆయన బల్ల పైని విందులాగా అది లేదు. దేవుడు తన మంచి వాక్యముతో మనలను పోషించనియ్యుడి. అది మన నోటికి మధురమైనదియు, మన లోపలి భాగములకు ఆరోగ్యమునై యున్నది. ఈనాడు సంఘము ఆకలితో చావనై యున్నదని నేను తలంచు చున్నాను. కావున ఆత్మీయముగా మాట్లాడ వలెనన్న పక్షిరాజు ఆహారమును మరొకరు పొందలేరు. కేవలము నిజమైన పక్షిరాజు ఆహారము మనకు చాలినంతగా యున్నది. మనము పక్షి రాజులమై యున్నందున మనము ఆ ఆహారమునే భుజింపవలసి యున్నామే గాని, సామూహిక కూడికలు, సంఘ విందులు, రాత్రి భోజనములు లేక కొన్ని రకముల విందులలో



ఆయన మన కన్నులను తెరచుచున్నాడు! ప్రియమైన దేవా, మేము నిన్ను సమీపించు చున్నాము. మేము ఇలా ఐక్యపడి వచ్చు చుండగా మమ్ములను అంగీకరించుము – ఆమేన్.

"లియో మెర్సియర్" మరియు దాని అధిపతులకు నా యొక్క హృదయ పూర్వక అభినందనలు. వారు ఎంతో కష్టపడి నాతో పనిచేసి ఈ చిన్న పుస్తకమును మీకందించుటలో సహకరించిరి. ఇది మీకు ఒక ఆశీర్వాధికరముగాను, దేవుని రాజ్యమునకు సమీపించుటకు అనుకూలముగా ఉండును.

**విల్లియం బ్రానహమ్**

* * *

ముందు, మరియు మీరు ఈ భూమిపై చీకటి యందును, తీర్పునందును విడువబడుటకు ముందు, సురక్షితమును కోరుచు మీరు పరుగిడగలిగినంతగా పరుగిడి, ఆయన కృపా వర్తమానమును అంగీకరించుడి. ఆ దూత ఇలా చెప్పెను, "త్వర పడుము. తప్పించుకొనుము. నీవు వెళ్లు వరకు మేము ఏమియు చేయుము." తీర్పు వెంటనే రాదు. మనలను మరణ పడక యందుంచు అణుబాంబును (Missile) రష్యా కలిగి యున్నది. అది ఆత్మీయముగాను, శరీరికముగాను ఏమి మాట్లాడు చున్నది? దేవుడేమో తన సంఘముతో ఇలా మాట్లాడు చున్నాడు, "వెలుపలకు రమ్ము, నీవు వచ్చు వరకు నేనేమియు చేయను." తన సంఘము ఆ సంస్థల కట్టులలో నుండి వెలుపలకు వచ్చి, నిజ ఆత్మ నింపుదలతో మహిమ లోనికి ఆయన సంఘము ఎత్తబడుటకై దేవుడు వేచి యున్నాడ. "మీరు వచ్చు వరకు నేనేమియు చేయను." మనము ఒక శరీరముగా జత చేర్చబడి లోకము నశించుటకు ముందు, ఎత్తబడుటకు అత్యవసరపడి రావలసి యున్నది.

సంఘమా – ఈనాడు ఆయన నిన్ను తన కృపలో దర్శించు చున్నాడు. ఆయన నిన్ను దర్శించునప్పుడే నీవు ఆయన వర్తమానము అంగీకరించుము. ఈ మానవ కల్పిత, సంస్థల బబులోను గోడల నుండి వెలుపలకు రమ్ము. మానవ కల్పిత సిద్ధాంతముల నుండి – వేదాంత శాస్త్రము నుండి పరిగిడి రండి. దేవుని కృప లోనికి పరుగిడి రండి. కృప కొరకు ఆక్రందన చేయుడి. అది ఆయన కుమారుని రక్తమై యున్నది. అది నిన్ను రక్షించును. నీ పురాతన సందేహ స్వభావము నుండి దూరముగా వెళ్లుము. ఆయన కృప లోనికి వెళ్లి జీవించుము. ఎందుకనగా ఈ మానవ కల్పిత సంస్థల గోడలు శిధిలమై, ఈ అవిశ్వాసపు ప్రపంచములో నశించనై యున్నవి. అయితే నీతిమంతు లైన నోవహు, మరియు లోతు, ఎత్తబడిరి. అదే విధముగా సజీవ దేవుని సంఘము ఎత్తబడును. నీవు లక్ష్యముంచిన యెడల నీవు ఆ అణు బాంబును చూడవు. ఒక మరణకర ఆయుధము నీ దగ్గరకు రాదు. నీవు దేవుని గొప్ప రాజ్యమందు సురక్షితముగా ఉందువు. ఈ మానవ కల్పిత సిద్ధాంతములలో కూడిన సంఘముల నుండి దేవుని ఆత్మ నిన్ను వెలుపలకు పిలచుటను నీవు గ్రహించకున్నావా? ఆయన తన సజీవమైన ఆత్మతో నిన్ను ఉంచుటను నీవు గ్రహించకున్నావా? ప్రభువును స్తుతించుము.



పొల్గొనుట కాదు. మనము పక్షిరాజైన యెహోవా నోటి నుండి వచ్చు పక్షిరాజు ఆహారమే భుజింప వలసి యున్నది.

ఆ పక్షిరాజుకు రెండు రెక్కలు ఎగిరి పోవుటకు (విడుదలను పొందుటకు) గాను ఉన్నవి. అవి రెండును పాత, క్రొత్త నిబంధనలకు సాదృశ్యముగా ఉన్నవి. పక్షిరాజును గురించి చెప్ప వలెనన్న అవి అధికమైన ఎత్తునకు ఆకాశములో, తక్కిన పక్షుల కన్నను ఎత్తుగా ఎగిరిపోగలదు. సాధారణముగా మనము మాట్లాడునప్పుడు "ఆ వ్యక్తి డేగ చూపును కలిగి యున్నాడని" చెప్పుదుము. కాని డేగ పక్షిరాజుతో పోల్చినప్పుడు ఒక చిన్నదైన పక్షిగా ఉన్నది. డేగ, పక్షిరాజు చూచు దూరములో సగము దూరము కూడ చూడలేదు. అంత మాత్రము కాదు గాని పక్షిరాజుతో వెంబడించి పైకి, పైకి వెళ్లి నట్లుయిన డేగ పడిపోవును. కావున పక్షిరాజు ప్రత్యేకముగా ఎత్తైయిన స్థలముల యందు నివసించుటకు సృష్టించబడెను.

దేవుడు తన ప్రవక్తలను పక్షిరాజునకు పోల్చెను. ఎంత ఎత్తునకు వెళ్లెదవో, అంత దూరమునకు నీవు చూచెదవు. ఒక వేళ నీవు ఎత్తునకు వెళ్లియు నీవు చూడ లేకున్న యెడల అది ప్రయోజనము లేదు. అందు వలన దేవుడు మనలను పైకొని పోవు నప్పుడు దూరమునకు చూచు శక్తిని ఇచ్చుచున్నాడు. నేను దానిని ఎంతో ఇష్టపడుదును. నీవు ఎత్తునకు వెళ్లు కొలది ఇంకనూ ముందుకు చూడగలవు.

మనము పక్షిరాజు పిల్లలను పోలినట్లయిన పక్షిరాజు మార్గమున ఆకాశము లోనికి అధికముగా ఎగసి పోదుము. అయితే తక్కిన పక్షులును అధిక ఎత్తునకు ఎగురుటకు ప్రయత్నము చేయుటను మీరు చూచారా? ఏమి జరుగుచున్నదో చూడుడి. ఆ పక్షిరాజు వెంట అది పైకి వెళ్లును. పక్షిరాజు వెళ్లినట్లే ఇంకనూ అధిక ఎత్తునకు వెళ్లును. అవి ఆ ఎత్తునకు వెళ్లునప్పుడు, అక్కడ మొర్ర పెట్టుటకు ప్రారంభించును. ఆ పక్షిరాజు ప్రయాణమును అవి చేయజాలవని కనుగొనును. "నేను దీనిని తట్టుకోజాలనని" ఒక పక్షి చెప్పుచుండగా మరొకటి మరొక విధముగా మొర్రపెట్టును. అది ఏమై యున్నది? అవి పక్షిరాజు వలె పైకి ఎగిరి పోవునట్లు నిర్మించబడలేదు. అవి మరలా ఎగిరి వచ్చి తమ చచ్చిన చల్లటి సంఘములకు చేరి పోవును. ఆకలితో చచ్చును. అయితే పక్షిరాజు అలా కాదు. అది పై పైకి ఎగిరి పోవును.

ఇప్పుడు పక్షిరాజు ఎలా గాలిలో పైకి ఎగిరి పోవునో గమనించుడి. అది తన బలమైన రెక్కలను చాపి ముందుకు కదలి పోవును. నేను దానిని ఎంతో ఆశించుదును. విశ్వాసియు అలాగే చేయును. అతడు ఒక స్థలము నుండి మరొక స్థలమునకు వెళ్లడు. ఒక వారమేమో మెతడిస్టు, మరొక వారమేమో పెంతెకోస్తు – అతడు (విశ్వాసి) తన విశ్వాసమును దేవునిపై ఉంచి ముందుకు కదలి పోవును. దేవుని ప్రియమైన గాలి లోనికి పయనించును. నేను "కొలరాడో" కొండ ప్రాంతమందు వేటాడు చుండగా, నా అనుభవమును గూర్చి సాక్ష్యమిచ్చెదను.

ఒక దినమున ఆ కొండలపైన కణుజులను (Elk) వేటాడు చున్నప్పుడు అవి ఆ శీతా కాలపు ముందు రోజులు. ఇంకను మంచు అధికముగా ఏర్పడి లేదు నేను ఆ చెట్ల నడుమ పైకి వెళ్లాను. నాకు 70 మైళ్ల దూరములో ఎవ్వరును లేరు. అప్పుడు మరొక జాడను అనుసరించుట ద్వారా మరి నాలుగు రోజుల తరువాత కలసికొన వలసి వచ్చినది. ఆ ఉదయము ఇంకనూ అధిక ఎత్తునకు వెళ్లుటకు నా గుర్రమును ప్రయత్నము చేయు చుంటిని. ఆ ప్రాంతములో ఇంతకు ముందు కొన్ని సంవత్సరముల క్రితము పశువులను వెంటాడు స్థలములకు వెళ్లితిని.

అనుకొనని రీతిగా వర్షము వచ్చినది. నేనొక చెట్టు నీడను చేరాను, ఆ వర్షము దాటి పోయినది. అక్కడ అప్పుడప్పుడు వర్షము వచ్చు చుండును. ఆ తరువాత మంచు కొంత సేపు పడు చుండును. ఆ తరువాత సూర్యుడు ప్రకాశించును. నేను కొద్దిగా తడసి నందున నా ముఖమును తుడుచుకొనుచు ఆ చెట్టు వెనుక నుండి వెలుపలకు వచ్చితిని. నేను ఆ విధముగా అక్కడ నిలుచున్నప్పుడు, ఒక శబ్దమును ఆ కొండ లోయలో నుండి విన్నాను. ఒక ముసలి తోడేలు తన జత తోడేలు కొరకు కూత వేయు చున్నది. అప్పుడా జత తోడేలు, ఆ లోయ నుండి జవాబుగా కూత వేయుచున్నది.

దావీదు ఇలా చెప్పాడు, "కరడు కరడును పిలచెను." నేను క్రూర మృగములను ఎంతో ప్రేమించుదును. ఆ ముసలి తోడేలు తన జత కొరకు కూత వేసినప్పుడు, ఆ జత తోడేలు జవాబిచ్చునప్పుడు నాలో ఏదో పిలచు చున్నట్లయినది. పడమటి కనుమలలో ఆ సూర్యుడు ఆ బండల సందులలో ప్రకాశించు చున్నాడు. సూర్యుడు



చున్నది. చివరి దినములను గురించి మాట్లాడుచు బైబిలు చెప్పునదేమనగా, "మనుష్యులు లోకమును ప్రేమించువారై, గర్వాంధులై, అనురాగరహితులుగను, అతి ద్వేషులుగను, అపవాదకులుగను, అజితేంద్రియులై, క్రూరులుగను, సజ్జన ద్వేషకులుగను ఉందురు." "సహో॥ బ్రానము వారు కమ్యూనిస్టులని" నీవు చెప్పవచ్చు. అయితే వారు కాదు. వారు క్రైస్తవులని పిలువబడువారై యున్నారు. పైకి భక్తి గల వారి వలె ఉండియు దాని శక్తిని ఆశ్రయించని వారునై యుందురు. వారు చివరి దినపు వర్తమానమును నిరాకరింతురు. వారు ఆ అతీత జీవిని (Supernatural Being) నిరాకరింతురు. వారు దాని గమనించుటకు నిరాకరింతురు.

ఓ, దేవుని యందు విశ్రమించుట ఎంత ఆశీర్వాదకరము. నోవహు వలెను, లోతు వలెను, విశ్వసించి, బహుమానమును పొందుట, మన విశ్వాస్యత ద్వారా ఎన్నుకొనబడి, ఆయన కృప ద్వారా తప్పించబడుట ఎంతో ధన్యత. మీరెప్పుడైన ఆ గొప్ప ప్రళయమును గురించి చదివారా? ఒక చుక్క వర్షము పడుటకు ముందు నోవహు ఓడ లోనికి వెళ్లిపోయెను – మరియు ఒక్క చిన్న అగ్ని ఆకాశము నుండి సొదొమపై పడుటకు ముందు, లోతు సొదొమ నుండి ఎత్తబడెను. అందుకే యేసు ఇలా చెప్పెను. "నోవహు దినముల వలెను, లోతు దినముల వలెను, మన దినములలో వచ్చు మనుష్య కుమారుని దినమందు అలాగే యుండును. గోడపై చేవ్రాత యున్నది. ఓ సంఘమా! మేల్కొనుము. గోడపై చేవ్రాత ఉన్న యెడల సంఘము ఎత్తబడుట ఎంత సమీపముగా ఉన్నది? యోచించుము–నోవహు క్షేమముగా ఓడలోనికి వెళ్లెను. లోతు క్షేమముగా సొదొమ నుండి వెలుపలకు తేబడెను. ఒకరేమో వెలుపలకు వచ్చిరి. మరొకరేమో లోపలికి వెళ్లిరి. ఇది దేనికి మాదిరిగా ఉన్నది? మంచిది. నా హృదయ మందు ఆ దృశ్యము ఇలా ఉన్నది. సంఘము ఈ ప్రపంచము నుండి క్షేమమునకు వచ్చుటకు మాదిరిగాను, మరియు క్రీస్తు యొక్క ఓడలోనికి వెళ్లి మహిమ లోనికి సాగి పోవుటకు సాదృశ్యముగా వున్నది. నోవహు సురక్షితమను ఓడలోనికి వెళ్లెను. క్రీస్తు ఆ సురక్షిత ఓడయై ఉన్నాడు. జ్ఞాపకముంచుకొనుడి – ఈజిప్టు దేశమును, చీకటియు, మరణమును కమ్ముటకు ముందు, ఇశ్రాయేలు గోషనుకు వెళ్లినది. అక్కడ వెలుగున్నది. స్త్రీ, పురుషులారా నా మాటను ఆలకించుడి – ఆ దినము వచ్చుటకు

దిక్కు మాలిన, దరిద్రపు, గ్రుడ్డితనముతో, దిగంబరియైన ఈ దేశమునకు దేవుడు కృప చూపును గాక. అదేమో ధనవంతురాలై వస్తు సామాగ్రిలో అధిగమించి పోయినది. అయితే దేవుని ఎదుట తాను దిగంబరిగా నుండుట ఎరుగకున్నది. ఏ మా దయనీయ దృశ్యము!

సొదొమ దేవునిచే శపించబడుటకు పూర్వము ఏమి జరిగినదో మనము చూడ వలసి యున్నది. సొదొమ అగ్నిచే నింపబడుటను మీారు గమనించవలయునని నేను ఇష్టపడుచున్నాను. నోవహు కాలములో ఈ ప్రపంచము నీటితో నింపబడినది. దేవుడు మరలా నీటితో ప్రపంచమును నాశనము చేయనని మనిషితో నిబంధన చేసెను. అయితే అగ్నితో మూసి వేయనని మానవునితో ఆయన నిబంధన చేయలేదు – అందు వలన ఆయన ఈ ప్రపంచమును అగ్నితో నాశనము చేయును. తన వాక్కును వేరు చేయడు. అహా!! పేతురు దీనిని (తన దర్శనమందు) చూచి, దానిని గురించి మాట్లాడెను.

సొదొమను నాశనము చేయుటకు ముందు, ఆయన తన దూతను అబ్రాహాము యొద్దకు హెచ్చరించుటకు పంపెను. ఎందుకు? అబ్రాహాము వాక్యము ద్వారాను, వాక్యమందు జీవించువాడై యున్నాడు. ఈ విధముగానే ఆ దూతలు మానవుని వద్దకు వచ్చారు – ఎందుకనగా వారు దేవుని వాక్యమందున్నారు. ముగ్గురు దూతలు అబ్రాహాము యొద్దకు వచ్చి, అతనితో (దేవుని యొక్క దైవ ప్రవక్త) దేవుడు సొదొమను నాశనము చేయనై యున్నాడని తెలిపిరి. ఈ ముగ్గురు దూతల దర్శనమును గమనించుడి – వారు, నాశనము యొక్క చివరి హెచ్చరిక సందేశమును తెచ్చు చున్నారు. అంతట ఆ దూతలు అబ్రాహాము యొక్క స్థలమును విడిచి సొదొమ వైపుకు వెళ్లి సొదొమకు రానున్న తీర్పును తెలియచేయు చున్నారు. అయితే సొదొమ (ప్రజలేమో) ఆ దూతలను చూచి నవ్వుచు వారి పట్ల దుష్ట క్రియలు జరుపుటకు చూచుచున్నారు. ఓ, ఈనాటి నామకార్ధ లోక సంఘము అదే విధముగా ఉన్నది. ఒక నిజమైన దేవునిచే పంపబడిన మనుష్యుడు వారి పట్టణములకు వచ్చినప్పుడు, వారతనికి కీడు చేయచూచుచు, అతని వెనుక నుండి గాయపరచి నెట్టి వేయుచు, వర్తమానమునకు చెవినీయకున్నారు. అయితే వారాలాగుందురని బైబిలు చెప్పు



అస్తమించు చుండగా ఆ వెలుగు పచ్చని చెట్లపై ప్రకాశించు చున్నప్పుడు ఇంద్ర ధనస్సు ఏర్పడినది.

అప్పుడు ఆ కణుజుల (Elk) మందను చూచి వెళ్లి పోయాను. ఆ పెద్ద ముసలి కణుజు (Elk) ఆ చెట్ల మధ్యలో పెద్ద శబ్దమును చేసినది. ఓ! అప్పుడు నేను ఏడ్చితిని. నేను దానిని ఆపలేక పోయాను. నాలో ఏదో ఆ ప్రకృతిని ప్రేమించు చున్నది. "నీ జల ప్రవాహ ధారల ధ్వనివిని కరడు కరడును పిలచు చున్నది." (కీర్తనలు 42:7) నేను కరిగి పోయాను. ఆ కరడును పిలచుటకు అక్కడ ఏదైనను ఉన్న ఎడల, దానికి జవాబిచ్చునట్లు అక్కడ ఒక లోతు (deep) ఉండవలసి యున్నది.

చేపకు వీపుపై రెక్క ఉండుటకు ముందే అది ఈదుటకు నీరు ఉండవలసి యున్నది. ఒక చెట్టు ఉండుటకు ముందు ఒక భూమి ఉండవలసి యున్నది. లేకున్న యెడల చెట్టు అనునది లేకుండును. కొన్ని సంవత్సరముల క్రితము ఒక చిన్న పిల్లవాడు పెన్సిలు నందుండు రబ్బరును తినుచుండెను. అతడు సైకిలు పెడలు రబ్బరులను కూడ తినుచుండుటను అతని తల్లి గమనించినది. అతనిని పరీక్షించినప్పుడు అతనికి సల్ఫర్ లోపించినదని నిరూపణయైనది. మీాలో సల్ఫరు లోపించినప్పుడు దానిని పూర్తి చేయుటకు సల్ఫరు ఉండవలసి యున్నది. ఒక సృష్టి ఉన్నప్పుడు, ఆ సృష్టిని, సృష్టించుటకు ఒక సృష్టి కర్త ఉండవలసి యున్నది. ఇప్పుడు స్త్రీ, పురుషులు దేవుని కొరకు ఆశపడు చున్నట్లు ముందు దినముల యందు స్త్రీ, పురుషులు దేవుని గురించిన రుచి ఎరుగరు. ఇప్పుడు మీారు దేవుని కొరకు ఎక్కువగా దగ్గరకు వచ్చు చున్నారు. మీాలో దేవుని కొరకు తృష్ణ అధికముగా ఉన్న యెడల, ఎక్కడో దేవుని గురించి అధికముగా పొందుటకు కొంత ఉండ వలసి యున్నది.

నేను ఆ ఇంద్ర ధనస్సులోని రంగులను చూచినప్పుడు నాలో ఎంతో సమాధాన మున్నది. ఆ ఇంద్ర ధనస్సులో నేను దేవుని చూచెదను. సూర్యా స్తమయములో నేను దేవుని చూచెదను. దేవుడు పిలచు చుండుటను నేను విను చున్నాను. నేను ప్రతి స్థలమందు దేవుని చూడగలను. ఆయన శబ్దమును వినగలను. నీవు దేవుని నీలో కలిగి యున్నప్పుడు, నీవు చూచు ప్రతి దాని యందు ఆయనను

చూడగలవు. అయితే ఆయన మొదట నీ హృదయము లోనికి రావలసి యున్నది. ఆయన నిన్ను ఒక కోడి నుండి పక్షిరాజుగా మార్చవలసి యున్నది. ఏదో చేయుటకు ఆయన నీకొక వాంఛను కలుగజేయవలసి యున్నది.

నేను అలా గమనించు చున్నప్పుడు, ఆ చిన్న ఉడుతల శబ్దమును విన్నాను. సహోదరులైన మీరు వాటిని గురించి తెలిసి యుందురు. అవి అధికముగా శబ్దము చేయుచుండును. అవి అక్కడ ఒక మొద్దుపై కూర్చొని అలా అరచు చుండును. ఆ చిన్నదైన ఉడుత అక్కడ ఏమి చేయుచున్నది? అని నేను తలంచాను. అది ఒక పెద్ద పక్షిరాజును ఆ సుడిగాలిలో చూచినది. ఆ భయంకర మైన తుఫాను నుండి తన ఆశ్రయమును చేరినది. అప్పుడా పక్షి దాటి పోయినది.

నేను అప్పుడు ఇలా అన్నాను, ఓ , చిన్నదైన ఉడుత ఎందుకు అంత శబ్దము చేయుచుండినదో నేను చూడగలిగాను. అది ఆ పక్షిరాజును గమనించు చున్నది. అది నన్ను గమనించుట లేదు. వాటిని నేను కొంతసేపు గమనించి ఇలా తలంచాను. దేవా, ఎందుకు నా తలంపులను ఎక్కడి నుండియో ఇటు వైపునకు మార్చావు? ఇందులో ఏమున్నది?

ఇక్కడ ఒక చిన్న ఉడుత, ఒక కాసుకు పనికి రానిది, అక్కడ ఒక పక్షి రాజు, కేవలము అది ఆకాశమందు ఎగుర గలదు. అయితే దీనిని చూచుటకు నా మనస్సు నెందు మార్చావని నేను తలంచాను. నేను అలా ఆ పక్షి తన రెక్కలు చాపి ఎగురు చుండుటను చూచినప్పుడు, ఇలా తలంచాను. నన్ను చూచి నీవు భయపడు చున్నావా? నా వద్ద ఒక తుపాకి ఉన్నది. నేను కోరిన యెడల నిన్ను కాల్చి వేయుదును. నేను నా తుపాకిని తీసికొని నా తట్టు చూచు ఆ పెద్ద కన్నులను గమనించుచుండగా అది తన రెక్కలను చాచి ఎగిరిపోవు చుండినది. "నీవెందుకు అంత ధైర్యముగా ఉన్నావో నాకు తెలియును." అని నేను తలంచాను. నిజమే. నీవు పిరికిగా లేనందుకు ఇక్కడ ఒక కారణమున్నది. దేవుడు గొప్ప శక్తిగల రెక్కలను రెంటిని నీకు ఇచ్చి యున్నాడు. నీకు ఆ రెక్కలలో విశ్వాసమున్నది.

దేవుడు వ్రాసిన వాక్యమైన బైబిలను ఆ రెక్కలను నీవు పొందిన యెడల, ఆత్మ ద్వారా దేవుని వాక్యమందు అంత నమ్మకము కలిగి యుండుము. ఆ పక్షిరాజు



కాలములు ప్రారంభమైనవి. ఇప్పుడు ఆ ముగింపు మన మధ్య నున్నది. యేసు యొక్క మాటలు, ఆయన ప్రజల హృదయముల యందు మరలా రగులు చున్నది. ఎందుకనగా ఆయన ఇలా చెప్పెను. "సర్వ దేశములకు వెళ్లి, ప్రతి వారికి మీరు సువార్తను ప్రకటించుడి, ఇది నెరవేరినప్పుడు ముగింపు కలుగును." దేవుని సంఘము తొలి దినముల వలె దేవుని శక్తి చేత నింపబడుటను మీరు చూచుట లేదా? ఆయన కుమారులు కృప, కనికరము, విమోచనా సందేశముతో ముందుకు వెళ్లుచున్నారు. బైబిలులో చెప్పబడిన సూచనలు వారిని వెంబడించు చున్నవి. అదే సమయములో ఆకాశమందు అవి కనిపించు చున్నవి. ఎవ్వరైనను ఆత్మీయ దృష్టి కలిగిన వారు, ఈ తరమందు దేవుని వాక్యము నెరవేర్చబడుటను చూడగలరు.

లోతు ఒక నీతిమంతుడని బైబిలు నిరూపించుచున్నది. అయితే సొదొమ యొక్క పాపములు, ఆ నీతిమంతుని ఆత్మకు దిన దినము నిరాశను కలిగించినవి. అది అక్షరాల ఈనాడును దేవుని కుమారుల హృదయములకు గూడా అలాగే జరుగు చున్నది. మానవ శరీర దుష్ ప్రయోజనమును, అవినీతిని, మత్తు బానిసలను, త్రాగుబోతులను, బాల్య నేరస్తులను, లోతు చూచెను. కాని లోతుతో కూడా ఉండిన వారు అతనిని పరిహసించిరి. వారు అతనిని నమ్మలేదు, వారు లోతును చూచి ఇలా నవ్వుటను నేను చూడగలను. "ఇలాంటి ఒక గొప్ప సొదొమ పట్టణము, తన గొప్ప శాస్త్రీయ ముందడుగులో ఉండి, దాని పూర్తి శక్తి యందును, బలము నందును, ముందుకు కొనసాగు చుండగా, ఏ విధముగా నాశనము కాగలదు?" అనుచూ పరిహసించిరి. ఈనాడును వీరు అదే విధముగా మాట్లాడు చున్నారు. "ఏ విధముగా ప్రపంచము దహించుకొని పోగలరు, ఏ విధముగా అది ఒక ముగింపుకు రాగలదు?" అని చెప్పుచున్నారు. వారు ముచ్చటలాడుకొనుచూ వెళ్లుచున్నారు. నా సహోదరులారా, అది ఏ విధముగా వెళ్లనై యున్నదో నేను చెప్పెదను. ప్రపంచము ఉనికిలోనికి వచ్చుటకు పలుకబడిన అదే మాట (Word) ద్వారా ఈ ప్రపంచము మరలా ఉనికిలో నుండి లేకపోవునట్లు పలుకబడుచున్నది. దేవుని వాక్యము ద్వారా అది ఈ ఉనికి లోనికి వచ్చునట్లు పలుకబడినది మరియు దేవుని ఆ మాట ద్వారానే అది ఉనికిలో నుండి లేకపోవునట్లు పలుకబడుచున్నది. ఈ దయనందనీయ, దౌర్భాగ్యపు

యుండిరి. అది కేవలము ఈనాటి వలె ఉండినది. ఆనాటి ప్రపంచము దాని యొక్క జ్ఞానులను కలిగి యుండినది. ఆనాడు గొప్ప శాస్త్రీయ పురోభివృద్ధులను కలిగి యుండినది. వారు దేవుని వాక్యమందు తమ నమ్మికను ఉంచుట కంటెను, వారి జ్ఞానముపై ఆధారపడి దానిని నమ్మిరి. వారు దేవుని ప్రవక్తలను నమ్మరైరి. అందు వలన దేవుడు వారిని నిరాకరించెను. దేవుడు వారికి విముఖుడై, వారిని త్రోసివేసెను. వీటి తీర్పు భూమి పైకి వచ్చినప్పుడు అది విశ్వాసిని భద్రపరిచెను. అయితే అవిశ్వాసిని మరణమునకు నెట్టి వేసెను. అవిశ్వాసిని నాశనము చేసిన అవే నీళ్లు నోవహును సురక్షితమునకు తీసుక వెళ్లెను. ఈనాడును అవిశ్వాసిని నాశనము చేయు సువార్త సందేశము విశ్వాసిని మహిమ పరిధులకు కొనిపోవుచున్నది. తీర్పు భూమిని తాకుటకు ముందు, దేవుని కుమారులను ఎత్తుకొని (Rapture) పోవు చున్నది. ప్రభువు యొక్క సంఘము క్షేమముగా దాని ద్వారా మోసికొనిపోబడు చున్నది. ఆమేన్.

ఈనాడు మనము, అతీతమైన మన హృదయపు దర్శనములు, ఈ చివరి కాలము ఇప్పుడు మన మధ్య ఉన్నదని తెలుపు సందేశములను తెచ్చుటకు ప్రయత్నించు చున్నాము. అయితే నవనాగరిక సంఘము (Modern Church) లోతు యొక్క ప్రజలు నిరాకరించినట్లు, ఈ వర్తమానమును నిరాకరించు చున్నది. లోతును చూచి ఆ ప్రజలు నవ్వినట్లే, వీరును ఆ అతీత జీవిని (Supernatural being) చూచి నవ్వుచున్నారు. ఇచ్చటనే అనేకులైన ఈ సేవకులు ఆయన రాకడ సందేశమును ఉపదేశించక ఆ ముఖ్యమైన అంశమును దాటి వెళ్ళుచూ తమ్ము అనుసరించు వారికి, ఆ సందేశము రాబోవు తరమునకని తెలుపుచున్నారు. **అయితే నా హృదయమంతటితో నేను నమ్ము సత్యమేదనగా, ఇదియే ఆ చివరి తరమై యున్నది. దేవుడు మహిమ నుండి దిగి వచ్చి తన శక్తితో సంఘమునకు బాప్తిస్మమిచ్చు చున్నాడు.** యేసు ఇలా చెప్పెను, ''సర్వ లోకమునకు వెళ్లి సువార్తను ప్రకటించుడి.'' ఆ తరువాతి వచనము, ''నమ్మిన వారి వలన ఈ సూచనలు నెరవేరును.'' మన యెదుట ఈ నెరవేర్పును చూడగల తొలి సంఘపు దినము నుండి ఈలాంటి దేవుని కార్యములు తెలియపరచబడి, వెలుగును పొందిన తరము ముందుండినదా? ఆ తొలి సంఘము ఇదే సేవను కలిగి యుండినది. ఆ వెంట సుదీర్ఘమైన చీకటి



తన రెక్కల యందు విశ్వాసము కలిగి యుండునట్లు మనము కలిగి యుండవలసి యున్నది. ఆ చెట్లకు పైగా తన రెక్కలను చాచి పైకి వెళ్లిపోగలదు. అప్పుడు నేను దానిని కాల్చలేను. అలాగున దానిని చూచుచుండగా ఒక ధాటిలో పైకి ఎగిరిపోయి తన రెక్కలను అలాగున తేల వేసినది. అప్పుడు అది ఏమి చేసినదో తెలియునా? మరలా తన రెక్కలను ఆడించ లేదు. ఆ రెక్కలను ఎలా ఉంచాలో దానికి తెలియును. అది ఆ రెక్కలను అలా చాచి ఉంచగా గాలి వీచినప్పుడు వాటిని పైకి లేపును. అప్పుడు నేను వేచి చూచుచుండగా ఆ పక్షిరాజు ఒక చిన్నదై పోవు నంతగా పైకి వెళ్లిపోయినది.

నేను మరలా ఏడ్చినప్పుడు, దేవా, అదే అసలు సంగతియని నేను తలంచాను. సంఘము కూడా తన విశ్వాసపు రెక్కలను దేవుని వాగ్దానమందు చాపవలసి యున్నదే గాని, వెంట వచ్చు ప్రతి ఇజములో (ISM) చేరుట కాదు. ఆ విధముగా చేయుట విశ్వాసమును కాదు. అది కేవలము తన విశ్వాసమును ఆయన వాగ్దానమందు ఉంచవలసి యున్నది. అప్పుడు ఆ పరిశుద్ధాత్మ నిన్ను పైకి తీసికొని వెళ్లును.

అది (పక్షిరాజు) భూమి యందున్న ఆ చిన్న ఉడుత చాట్, చాట్, చాట్ అనుచుండగా దాని విడిచి వెళ్లిపోయినది. అద్భుతములు చేయు దినములు గడచి పోయినవి. పరిశుద్ధాత్మ బాప్తిస్మమనునది లేదు. మీరందరు ఒక బుద్ధి లేని సమూహాలు, దానికి అర్థము అంతే అని సంఘములు చెప్పవచ్చు. అయితే పక్షిరాజు కేవలము తన వెనుక, ఆ మాటలను విడచి ఎత్తుకు వెళ్లి పోవును.

పక్షిరాజు రెక్కలను కలిగి యుండుటకును దేవుడు పరిశుద్ధ గ్రంథమందు మనకు ఇవ్వబడిన పరిశుద్ధమైన దేవుని ప్రతి వాగ్దానమును గ్రైకొనుటకును దేవుడు సహాయము చేయును గాక. స్నేహితులారా ఆ కారణముననే మీరు బానిసత్వమందు జీవించుట లేదు. ఎందుకనగా మీరు మీ రెక్కలను దేవుని వాగ్దానమందు ఉంచి ఉన్నారు. మీ విశ్వాసము ద్వారా పరిశుద్ధాత్మ మిమ్ములను పైకెత్తు చున్నది.

పక్షిరాజు తన గూటిపై నుండి రేపు చున్నది. ఆ విధముగనే మీలో ఎవరైనా దేని వాగ్దానమందు నిలచుటకు ధైర్యము కలిగియున్న యెడల, ఆయన వాక్యమందు

నిలచిన యెడల, ఈ భయంకరమైన, అవినీతి, భక్తిహీనత, స్వార్థముతో నిండిన ఈ తరము నుండి, విడుదల దయచేసి, సంతోషముగా, పాపమునకు పైన నివసించుటకును, ఆశీర్వదించబడిన వాతావరణమందు జీవించునట్లు దేవుడు మిమ్ముకొని పోవును. లోకము దీని నెరుగదు. ఆమేన్.

నాకు జ్ఞాపకమున్నది. ఏమనగా ఒక పర్యాయము నేను ఓహియో పట్టణమందున్న "చిన్ చిన్నాట్టి" జంతు ప్రదర్శన శాల యందుండగా అప్పుడే పట్టబడిన ఒక పక్షి రాజును చూచుచుంటిని. నేను చూచిన వాటిలో అది అతి దైనందనీయ స్థితి. ఆ పరలోకపు పక్షి ఎవరి ద్వారానో వల వేయబడి పట్టబడినది. అంతట ఒక గూటిలో వేయబడినది.

ఆ పేద స్థితిలో ఉన్న ఆ పక్షి తన స్వంత స్థలమును విడచి ఆ కమ్ముల వెనుక తన రెక్కలన చాపి బలముగా ఎగురుటకు ప్రయత్నించు చున్నది. తన రెక్కల యందుండు ఈకలన్నియు రాలిపోవు వరకు ఆ కమ్ములకు తన రెక్కలను కొట్టు చుండినది. దాని తల ముఖమంతయు గాయములై పోయినవి.

నేను అలాగే దానిని గమనించు చుంటిని. అది ఎంతో ధైర్యముతో ముందు వెనుకల నడచుచు, ఆ కమ్ములకు కొట్టుకొనుచు వెనుకకు పడిపోవు చున్నది. అంతట అది బలహీనమై నేల మీద పడిపోయినది. దాని బలహీనమైన కన్నులు ఆకాశము వైపు తేరి చూచుచుండగా, అది ఏ విధముగా భూమిపై నుండుటకు నిర్మించబడ లేదోనని ఆలోచించాను.

అది పరలోకపు పక్షి దాని స్థితి అంతయు నీలి ఆకాశమందు నివసించుట కొరకే, ఈ ప్రపంచమునకు దూరముగా ఉండుటకే. అలాగున ఆకాశమునకు ఎగురు ఒక పక్షి అక్కడ పడి యుండుటను చూడవలసి వచ్చెను. ఎగిరి పోవుటకుగాను చేయ బడినది. కాని మానవ కుతంత్రముచే చేపట్టబడి జీవితమంతయు అక్కడే మిగిలి పోయినది. ఏ మా దైనందనీయ దృశ్యము.

అయితే సహోదరులారా, ఇక్కడ ఈ చికాగో పట్టణ వీధులలో, ఉన్నత మందున్న ఆయన కుమారులు, కుమార్తెలుగా దేవుని స్వరూపమందు చేయబడిన



సజీవుడైన దేవుని సంఘము ఇప్పటి కాలమందు శ్రమకు గురి కాచచ్చును గాని, నూతనముగా జన్మించిన కుమారులు మరియు కుమార్తెలు ఒక్కటిగా చేర్చబడుచు, పరిశుద్ధాత్మ ప్రేరేపణ ద్వారా ఈ లోకము నుండియు, దాని కట్ల నుండియు దూరముగా వచ్చుచున్నారు. మనము దేవుని యందు లక్ష్యముంచిగానే ఈ లోక మందున్న దుష్టత్వమును జయించగలమని నాకు తెలియును. అయితే మనుష్యుడు, దిన, దినమునకు దేవుని స్వరము అతనిని హెచ్చరించినను అతడు దానిని చెవి నివ్వక పాపమందు జీవించుటకే ఇష్టపడు చున్నాడు. క్రైస్తవుడు లోక సంబంధమైన కార్యముల యందు మిళితమై పోవుచున్నాడు.

ఇప్పటికే దానిని మనము యోచించుట కంటెను ఎంతో ఆలస్యమై పోయినది. కాని అనేకులైన ఈ ప్రజలు ఇంకనూ సమయమున్నదని తలంచు చున్నారు. అయినప్పటికిని లేఖనములు వ్యత్యాసమగు చున్నవి. యేసు ఇలా చెప్పెను, "అవి నోవహు దినముల వలెను, లోతు దినముల వలెను ఉండినట్లు, మనుష్య కుమారుని రాకడ దినమందును ఉండును. " నోవహు దినముల యందును, లోతు దినముల యందును, జరిగిన తీర్పును, నాశనమును మనము చూడవలసి యున్నది. దేవుని వాక్యమందు అవి రెండును, మూడవ నాశనమునకు మాదిరిగా ఉన్నవి.

దేవుడు సొదొమను, గొమొఱ్ఱను, నాశము చేయుటకు వచ్చుటకు ముందు, లోక నీటితో లోకమును ఆయన నాశనము చేయక ముందు, ఆయన నిజమైన కృపా పిలుపును, మన మధ్యకు పంపెను. హనోకు ఎలా వచ్చి ప్రసంగించాడో గమనించుడి. ఆయన పాపమునకు వ్యతిరేకముగా బోధించాడు. దేవుడు తన దూతను కూడా పంపించాడు. ఆయన తన ప్రవక్తయైన నోవహును పంపించాడు. అయితే ఆ మనుష్యులు ఏమి చేశారు? వారు తినుచు, త్రాగుచూ, ఇండ్లు కట్టుకొనుచూ వుండిరి. అది, "ద్రాక్షరసము (Wine) గాను, స్త్రీలు (Woman) గాను, పాటల (Songs) గాను ఉండెను." హనోకు, మరియు నోవహు వర్తమానములు, కృపయు, కనికరమును, విడుదలయై యుండినవి. అయినను వారు ఆ వర్తమానములను నిరాకరించిరి. ఆ వర్తమానములు నిరాకరించబడినవి. వారు పాపము చేయుచునే

వేయబడెను. అతడు అలాంటి ధైర్య సాహసముతో దేవుని కొరకు నిలచినప్పుడు అతనిని చెరసాల యందు వేయుటకు ఎలా దేవుడు అనుమతించెను? నిజముగా యోసేపు తిరుగుబాటు చేయుటకు హక్కు కలిగి యున్నాడు. అతడు ఆ విధముగా వెనుకబడి పోయి ఉండవచ్చు గాని అతడు ప్రార్థించుచు ఇంకనూ ఎక్కువగా నమ్మెను. అతడు దేవుని అతీతమైన శక్తిని నమ్ముచూ, ఆయన శక్తి గల హస్తము తనను వెలుపలకు తీసికొని వెళ్లుటకుగాను ఎదురు చూచెను. హాలీవుడ్ ప్రసంగికులైన మీలో ఎందరు యోసేపు వలె నిలచి యున్నారు? మూడు సంవత్సరములు అలాగే దుష్ట అలవాట్లు గల వారితో ఆ పాడు చెరసాల యందు సహవాసము కలిగి యుండెను. దానిని తలంచి చూడుడి. సుదీర్ఘమైన మూడు సంవత్సరములు – అయితే అతడు దేవునితో నిలచి యుండెను. ప్రార్థించు చుండెను. అతడు అటూ ఇటూ తొణక లేదు. వారములు నెలలైనవి, నెలలు సంవత్సరములైనవి అయినను దేవుడు అతనిని వెలుపలకు తీసికొని వెళ్లలేదు. ఓ, అతడు దేవుని మరచి వుండ వచ్చు. అయితే అలా చేయలేదు. యోసేపు అలా చేయలేదు. అతడు మరలా జన్మించిన వాడు. అతడా విధముగా చేయలేడు. యాకోబు వలె ఏదో కొంత అతనిలో నుండి ప్రలాపించు చున్నది. ''నీవు నన్ను ఛేదించినను నేను నిన్ను నమ్ముదును.'' అతడు అలాగే మూడు సుదీర్ఘ సంవత్సరములు వేచి యుండెను. అప్పుడు దేవుడు తన బలమైన హస్తముతో అతనిని వెలుపలకు తెచ్చెను.

ఆయన యోసేపును ఒక అతీతమైన శక్తి, లేక నిరూపణ ద్వారా వెలుపలకు ఇచ్చెను. అతడు ఆ చెరసాల నుండి వచ్చినప్పటి నుండి దేవుని అతీత శక్తి అతనికి తోడుగా ఉండెను. అతడు ఎక్కడకు వెళ్లినను అతనితో ఉండెను. ఈ రాత్రి నేను సంఘముతో చెప్పునదేమనగా, సంఘము ప్రార్థించినట్లయితే, ఓ, ప్రార్థించి దానితో నిలచినట్లయిన, ఒక దినము దేవుడు దాని పైకి తెచ్చి తన బలమైన హస్తముతో వెలుపలకు తెచ్చును. దానికి శక్తి నిచ్చి, ఆనాటి పెంతెకోస్తు వలె చేయును. యోసేపు వలె వారు ఆ అతీతమైన దేవుని శక్తితో ఆ దేశము లోనికి ప్రవేశింతురు. నమ్మకముగా ఉండుము. సంఘమునకు త్వరలో విడుదల వచ్చుచున్నది. నేను సత్యమును మాట్లాడు చుండగా దేవుని సేవకునిగా నన్ను విశ్వసించుము.



స్త్రీ, పురుషులు పాపముచే మార్చబడి, చెడు అలవాట్లతోను, ఈ లోకపు జీవితపు అక్కరలకు మార్చబడి తిరుగుట సహజమై పోయినది. వారు, ఆ పక్షిరాజ స్థితి కంటెను ఎక్కువ దుఃఖ స్థితిలో ఉన్నారు.

మానవుడు బానిసగా ఉండుటకు నిర్మించబడలేదు. మానవుడు స్వతంత్రుడుగా ఉండుటకే నిర్మించబడెను. ''కుమారుడు ఎవరిని స్వతంత్రుని చేయునో వాడే నిజముగా స్వతంత్రుడు.'' అతడు లోబడి ఉండవలసిన అవసరత లేదు. ఈ మానవుడు ఏ విధముగా మారిపోయి, ఏ విధముగా దేవుడు దయచేసిన వనరులలో జీవించలేక పోవుచున్నాడోనని నేను తలంచునప్పుడు అనేక గంటల తరబడి నా హృదయములో ఉన్న భావనలను వివరించగలను.

మానవుడు దేవుని స్వరూపమందు చేయబడెను. అతడు సాతానుకు బానిసగా ఉండనవసరము లేదు. దేవుడు తన స్వరూపమందు మనిషిని తన కుమారునిగా ఉండుటకై చేశాడు. అతనిలో ఒక ఆత్మను ఉంచి దేవుని పట్ల దాహమును ఉంచాడు. అయితే మానవుడు ఆ ఆశీర్వదించబడిన పరిశుద్ధ దాహమును త్రాగుట చేత పొగాకు త్రాగుట ద్వారా, ఇంకను అనేకములైన జీవిత అలవాట్లలో తన దాహమును తీర్చుకొనుటకు ప్రయత్నించు చున్నాడు. దేవుని పట్ల దాహమును ఇతర కార్యములతో తీర్చుకొనుటకు ప్రయత్నించుట అవమానకరము.

పాపముచే పట్టుబడుటను దేవుడు ఇష్టపడడు. అయితే మానవుడు పూర్తిగా ఆ రూపమును ధరించి యున్నాడు. పక్షిరాజును గురించి తెలిసికొనుట మనకెంతో మంచిది. దాని వైఖరిని, దాని స్వభావమును, దాని రకమును తెలిసికొనుట మంచిది.

నేను వాక్యమును విశ్వసించెదను. పక్షిరాజు తన యవ్వనమును క్రొత్తది చేయునని చెప్పుచున్నది. అనేక పర్యాయములు తన యవ్వనమును క్రొత్తదిగా చేసికొనునని మరలా యవ్వనమునకు వచ్చునని తలంచబడుచున్నది. ఆ తరువాత, అది తన యవ్వనమును కొత్తది చేసికొనుట కాదు గాని కొన్ని కాలములలో మంచి అనుభూతి గలిగి యవ్వనము కలిగి యున్నట్లు కనబడును.

దేవుని పక్షిరాజు పిల్లలు ఒక ఉజ్జీవములో ముసలి వారైనప్పటికిని, మరొక ఉజ్జీవము వచ్చునప్పుడు యవ్వన అనుభూతిని కలిగి యుందురు. వారు సంతోషము గను, యవ్వన అనుభూతిని కలిగి యుందురు.. దేవుని సన్నిధి దగ్గరగా ఉన్నప్పుడు, అన్ని వేళలకన్నను అప్పుడు అధికముగా మంచి అనుభూతిని కలిగి యుందురు.

ఈ విధముగా మీరు జాగ్రత్తగా చూచినప్పుడు మనము ఏ విధముగా పక్షిరాజునకు పోల్చబడితిమని, అది తన యవ్వనమును నూతన పర్చుకొనునని గమనించవలసి యున్నది. పక్షులన్నిటిలోను అది ఒక్కటే తన ఈకలన్నియు రాలి ముసలిదై పోయినను, మరలా బలమును పొంది ఆకాశము లోనికి యవ్వన పక్షి వలె ఎగిరిపోవును. మనలను ఎందు కొరకు దేవుడు పక్షిరాజుకు పోల్చి యున్నాడు. దీని నిమిత్తమే; మీారందరు, పాతాళమునకు పడిపోయినప్పుడు ఒక మంచి ఉజ్జీవము వచ్చునప్పుడు, ఆత్మలో నూతన పర్చబడు చున్నారు. ఒక పట్టణమునకు ఉజ్జీవము వచ్చినప్పుడు, పెద్ద వారు, చిన్నవారు అందరు నూతన పర్చబడుదురు. సంతోషముతో ఉన్న పిల్లల వలె దేవుని యందు ఉత్సాహముతో నాట్యమాడెదరు.

కాళ్లు లేక చక్రపు బండ్ల యందు బంధింపబడిన వారిని చూచాను, కాన్సరుతో మరణ పడకల యందున్న వారిని చూచాను. దేవుని ఉజ్జీవము వారిని తాకినప్పుడు వారు ఆచక్రపు కుర్చీల నుండి, మరణ పడకల నుండి లేపబడి సంతోషించిరి! మన గొప్ప దేవుడు మనలను నూతన పరచెను. ఆయన మన ఆరోగ్యమును నూతన పరచెను. మన బలమును నూతనపరిచెను, మన నమ్మకమును నూతన పరిచెను. ఆయన మనలను నూతనపర్చుచునే యున్నాడు. ఆమేన్. ప్రియమైన వారలారా మీారు చూడగలుగుచున్నారా? మనమెందుకు పక్షిరాజుకు పోల్చబడితిమి? వాటి వలె మనము ఆత్మలో నూతనపరచబడు చున్నాము.

ఇంకొక కార్యము గుర్తుంచవలసినదిగా కోరుచున్నాను. ఓ తల్లి పక్షి తన గూడును భూమిపై నిర్మించదు. అది పెద్ద ఎత్తైయిన పర్వత శిఖరమునకు వెళ్లి అక్కడ బండ సందులలో తన గూడును నిర్మించును. ఆ చిన్న వాటిని పోషించును. ఒక దినము కోడి వలె తన పిల్లలను పొదుగ వలసిన అవసరత లేదని తలంచును.



చూస్తూ, వారి భోజనముల యందును, తమాషా పార్టీల యందును, ఈదుటకు గాను సముద్ర తీరములకు పరుగులిడును, ప్రపంచపు కూడిక స్థలములకు వెళ్లుచు, పువ్వులపై, నీలి పక్షులపై ప్రసంగించుచు, పూర్తిగా దేవుని ఆశీర్వాదములను ప్రక్కకు నెట్టి వేయుచున్నారు. ఆయన తన ఆశీర్వాదముల యందు దైవీక స్వస్థత, అద్భుతములు జరుగుట, మరణించిన వారు లేచుట, ఇంకను అనేక సత్యములను వారు ప్రసంగించుటను మానివేసిరి. వీటిని బోధించుటయైనను, వాక్యమును చెప్పుటను మానివేసిరి. ఎందుకు? వారు గతములో ఓడిపోయారు. వారు దేవుని ద్వారా ప్రార్థించి గైకొనుటకు బదులుగా ప్రార్థనా కూటములను మానివేసిరి. వాటికి బదులుగా, సామాజిక కూడికలకు వెళ్లుట లేక ఆటల తరగతులకు వెళ్లుచున్నారు. నీవు ఈ ప్రపంచపు దుష్టత్వమును తప్పించుకొనవలెనని యెడల దేవునితో నిలచి దానికి చోటియ్యకుము. అది మునుపటి కంటెను, చీకటియై యుండవచ్చు. అయితే నీవు దేవుని అడుగుచూ ప్రార్థించని యెడల, నీవు ఎప్పటికిని జవాబును పొంద లేవు. ఈనాడు పరిశుద్ధులను అంటి పెట్టుకొనుచున్నారు. నీ సంస్థ (denomination) దేవుని నెరవేర్చును. ఈ ఘడియలో అంగీకరించక, ప్రార్థించుటకు నిరాకరించుచూ, సత్యము కాని దానిని చేపట్టిన యెడల, ఆ సంఘమును విడిచిపెట్టి సత్యమును కలిగి యున్న దానిని కనుగొనుము!

ప్రార్థించుట ద్వారా దేవుని అడుగుటను నీవు మానుకొంటివి. ఓ, బలహీన మైన వెన్ను కలిగిన క్రైస్తవులారా, మీా సంగతి ఏమిటి? ఆ అడ్డు కమ్ములను విడచి రండి. నిజముగా అదెంతో సులభమై యున్నది. నీకు అంత బలము లేదని తలంచు చున్నావా? అట్లయిన ఈ దినములలో ఒక దినమందు ఒక గొప్ప ఒత్తిడికి లోబడుదువు. అప్పుడు ఆ తీర్పు నందు చిక్కబడి హింస పొందుట కంటే ఈనాటి అడ్డు గడియలను తొలగించుకొని వచ్చుట సులభమనిపించుట లేదా, ప్రియమైన యెహోవాను గురించి తలంచుటను ఎప్పుడైనను మానివేశావా? నీవు చెరసాల యందున్నప్పుడు, ప్రార్థించుట మాని, ఆయనను విడచావా? ఎవడైనను దేవుని మరచువాడుగా వున్నట్లయిన, అది యోసేపుగా ఉండవలసి యున్నది. ఎందుకనగా పాపమునకు వ్యతిరేకముగా నిలచుట ద్వారా అతడు చెరసాల యందు

కొరకు దేవుని పట్ల మనము కృతజ్ఞతగా వుండవలసి యున్నది. దానిని మనము జ్ఞాపకముంచుకొనవలసి యున్నది. మనము ఉదయ కాలము లోపల ఒక రష్యా దేశపు సాటిలైట్‌గా మారిపోవచ్చు. అయినను మనము దానిని గుర్తించకున్నాము. కేవలము అలాగే ముందుకు వెళ్లుచున్నాము.

ఈ ప్రపంచము ఎంతో నరముల బలహీనతకు గురియై యున్నది. మానసిక వేత్తలు సహితము ఈ బలహీనత యందున్నారు. గొప్ప విజ్ఞాన శాస్త్రజ్ఞులకు, ఏమి జరుగనై యున్నదో, అది తెలియకున్నది. ఈ ప్రపంచమందు సంభవించు దుష్ట శక్తుల ప్రభావముల యొక్క స్థిమితమును కోల్పోవు యుద్ధముల క్రింద వారు అల్లాడు చున్నారు. ప్రతి పట్టణమునందును, ప్రతి పొలమందును, ప్రతి వీధి యందును, ప్రతి స్థలమందును మీరు ఆ చీకటి దుష్ట వాతావరణముతో ముఖాముఖిగా పోరాడు చున్నారు. ఆ చీకటి కనికరము లేనిదై ఈ భూమిని ఆవరించి వేయుచున్నది. అయితే ఆత్మచే నింపబడిన దేవుని కుమారుడు, ఏమి జరుగుచున్నదో దాని విషయము జాగ్రత్త గలవాడై, దాని జవాబును తెలిసి యున్నాడు. ప్రభువు త్వరలో రానై యున్నాడు. దేవుని వాక్యము అతి వేగముగా తనకు తానుగా నెరవేరుచున్నది. క్రొత్తగా జన్మించి, ఆత్మచే నింపబడి, ఆత్మ నడుపుదల గల క్రైస్తవుడు మాత్రము, దాని నిలబెట్టుకొనుచు ఈ గడియలో దానికి పైగా ఉన్నాడు. ఈ ప్రపంచము పొరపాటులో ఉన్నదని తెలిసియు, ప్రయోజనము లేక శ్రమపడుచున్నదే గాని, దానికి పరిహారమును చూడలేకున్నది. ఎందుకనగా వారిని ఒక పరిహారమునకు నడిపించుటకు ఎటువంటి వెలుగు లేకున్నది. అందువలన వారు దాని మరచి పోవుటకై ''రాక్ అండ్ రోల్'' నాట్యములాడుచు, వారిని గొప్ప భారమునకు గురిచేయు, నరముల ఒత్తిడి నుండి తప్పించుకొనుటకు ప్రయత్నించు చున్నారు. ఇంత వరకును వెనుకబడి పోయిన నామార్థ నులిచెచ్చని సంఘములు (పెంతెకోస్తు సంఘముతో సహా) ఈ దుష్ట నిరాశల నుండి తమ్మును మార్చుకొనుటకు అనేక మార్గములను వెతుకు చున్నారు. ఎందుకనగా, వారికి మార్గమును ఏర్పరచు దేవుని నుండి వచ్చు జవాబును అంగీకరించుటకు తప్పి పోవు చున్నారు. ఆ తెగులును కలిగించు దుష్టత్వమును ఈ ప్రపంచముపై నుండి తొలగించుటకు గాను దేవునికి ప్రార్థించుట కంటెను, వారు టి.వి లను (దూరదర్శిని)



పక్షిరాజు వలె కోడియు ఒక పక్షిగా ఉన్నది. అయితే అది భూమిపై యుండు పక్షి. అది తన రెక్కలను ఎత్తి ఎగురును గాని భూమి నుండి తన కాళ్లను పైకెత్త లేదు.

ఈ సందర్భము, ఈనాటి క్రైస్తవములో నున్న ప్రజలను జ్ఞప్తికి తెచ్చును. వారు దౌర్భాగ్యులగుటకు వారికి మతము చాలును. మీ పేర్లు పుస్తకమందున్నవని చెప్పగలరు. కాని నీవు పరలోకపు స్థితులకు ఎగిరిపోలేవు.

పక్షిరాజు తన గూడును భూమిపై నిర్మించదు. అది వెళ్ల గలిగినంత దూరమునకు వెళ్లి ఎత్తున బలడపై తన గూడును నిర్మించును. సజీవమైన దేవుని సంఘమునకు అది మాదిరిగా ఉన్నది. దేవుడు కల్వరి బండపై, మన విరోధి కేకకు ఆవలిగా మన కొరకు ఆశీర్వదించబడిన అవకాశములను దాచి యున్నాడని తెలిసి కొనుట ఎంత భాగ్యము. ఓ– ఏ మా అవకాశములను మనము కలిగి యున్నాము!

ఆ ఎత్తైన కొండలో ఆ తల్లి పక్షి తన పిల్లలకు జన్మనిచ్చుచు, వాటి యందు అక్కర గలిగి వాటిని పరామర్శించుచు ఎత్తైయిన కొండల యందుంచును. అది వాటన్నిటికి ఆవలిగా యుండును.

మనకొక పరలోకపు తండ్రి ఉన్నందుకు నేనెంతో సంతోషించు చున్నాను. మనము ఆయనను అంగీకరించినట్లయిన, ఆయన మనలను సాతాను కేకల నుండి దూరపు స్థలములలో ఉంచగలడు. అక్కడ మనలను ఈ లోకపు త్రాగుడు. రాత్రి, క్లబ్బులు మరి ఇతరమైనవి అక్కడ ఉండవు. ఈ లోకపు కలుషిత కాలువల నుండి ఎంతో దూరమున ఉంచును.

ఆ తల్లి పక్షి తన గూడును కట్టునప్పుడు కొమ్మలను గచ్చ తీగలను, ఆకులను, కర్రలను, ద్రాక్ష తీగలను తెచ్చును. ముండ్ల ద్వారా ఆ చిన్న పిల్లలు గ్రుచ్చబడ కుండు నట్లు అదెంతో జాగ్రత్త పడును. అందుకు అదేమి చేయును? అది వెళ్లి ఒక గొర్రె పిల్లను కనుగొని దానిని చంపి దాని చర్మమును తీసి ఆ గూడులోని ముండ్లపై పరచును. ఆ విధముగా తన పిల్లలకు సురక్షితముగా ఉండు వరకు ఆ విధముగా చేయును. అదియే దేవుడు మన కొరకు చేయు చున్నాడు. మనము నూతన జన్మను

ఎత్తుట దేవుడు చూచినప్పుడు మనమేమి చేయుచున్నామని ఆయన మనలను గమనించు చుండును. దానిని మరువ వద్దు. ఆయనకు మరొక పక్షి రాజు జన్మించుటను చూచి, ఆయన తన రాజ్యమందు ఒక గూడును తయారు చేయును. అలాగున ఆయన ఆత్మ నిన్ను సోకినప్పుడు, నీవు ఎటువంటి అనుభూతిని పొందుదువో గమనించుము. నీవు సున్నితముగా, సమాధానముగా, క్షేమముగా నుండునట్లు చేయునది ఆ దేవుని గొఱ్ఱెపిల్లయేనా? ఆయనే నీ గూటికి గొఱ్ఱెపిల్లగా ఉన్నాడు. ఆయనే నీ నివాసము! దేవుడు స్తుతింపబడును గాక!

స్నేహితులారా, ఇక్కడే నేను దీనిని నొక్కి చెప్పనై యున్నాను. అన్నిటి కన్నను, నీ కిచ్చుచున్న ఆయన ప్రేమ నివాసమునకై ఆయనను ఘనపరచుము. గుర్తుకు తెచ్చుకొనుడి, బుద్ధిహీనులు మాత్రము ముతక చీలల జోడులతో నడిచెదరు గాని, దేవ దూతలు అడుగిడుటకే భయపడుదురు. దేవుని పిల్లలుగా మీరు పిర్యాదులు చేయుచూ అడుగుచున్నప్పుడు అదెంతో నాకు దుఃఖమును కలుగజేయు చున్నది. మీరు అపరాధులుగా ఉన్న యెడల మీకది అవమానము. ఇతరులను ''పరిశుద్ధతలో పొర్లు వారు'' అని పిలచు మీకు అది అవమానము. అలాంటి అభిప్రాయములను వెలిబుచ్చు మీరు బుద్ధిహీనులని ఎరుగరా? బుద్ధిహీనుడు మరొక క్రైస్తవుని పరిశుద్ధతలో పొర్లువారని లేక ఏదో ఒక అవమానకరమైన పేరుతో పిలచెదరు. దేవదూతలు సహితము ఈ కార్యములను తలంచుటకు భయపడెదరు. కావున వారిని అలాగే చెప్పనివ్వండి.

ప్రజలైన మీరు ఈ కూడికలకు వచ్చి, ఈ దేవుని కార్యములను, బయల్జబూబు అనియు, లేక ఒక దుఃఖకరమైన వైఖరిని పొంది లేక మీ భుజములను పైకి ఎగురు వేయుచు, ఒక రాత్రి కూటము తరువాత వెళ్లిపోవుచున్నారు. ఇది మీకు అవమానకరము! దేవుని పిల్లలకు లేక సేవకునికి విరోధముగా మాటలాడుటకు దేవుని దూతలకే ధైర్యము చాలదు. ప్రతి కూటము నందును దేవుడు తన దూతలను కలిగి సహాయము చేయుచున్నాడు. ఈ దేవదూతలు మిమ్ములను గమనించుచు ఈ కూటముల యందు పూర్తిగా మిమ్ములను గురించి అక్కర తీసికొనుచున్నారు. వారు మీతో మీ గృహములకు వచ్చి మిమ్ములను పరామర్శించునట్లు ఆజ్ఞాపించబడు



అక్కడ కూర్చొని తన బిడ్డలనేమో ఇంటి వద్ద ఒక పనిమనిషి కాపుదలలో విడిచి వచ్చినది. ఆమె ఒక తల్లిగా ఉండుట కంటెను త్రాగుడు ఈగగా (Borfly) ఉన్నది. ఆమె ఎంతో పలుకుబడి కలిగినది. అది ఎంత చక్కగా, నాగరికముగా ఉన్నప్పటికిని అది పాపమే. దేవుడు పాపమును అసహ్యించుకొనును, ఆయన పరిశుద్ధ దేవుడైనందున, నిన్ను దాని కొరకు పరిహారము చెల్లించునట్లు చేయును. ఒక పరిశుద్ధ దేవుడు పాపమును భరించ లేడు. పాపము మరణమును కోరును. పాపము చేయు వారు వారి పాపముల యందు అంతక ముందే మరణించి యున్నారు.

మనము ఈనాడు ఆ గొప్ప దయ్యము మనలను ఉగ్రత పాలు చేయుట చూచుచుండగా, సమీపములో దానికి సమానముగా ఈ దేశముపై గొప్ప తీర్పులు వచ్చుటను చూడగలము. ఎందుకనగా పాపముతో ఉండిపోవుటకు దేవుడు మనలను అనుమతించడు. మనము జీవించు విధానమందే పాపములో మనలను ఉంచి నట్లయిన ఆయన నీతి గల దేవుడు కాకపోవును. నేను ముందు చెప్పినట్లు, మన పాపములకు పరిహారమును మనము చెల్లించునట్లు ఆయన చేయును. దానినే నేను మరలా చెప్పుచున్నాను. పరలోకపు నీతి గల దేవుడు మనలను మన పాపముతో ఉండిపో చేసిన యెడల, సొదొమ, గొమొర్రలను లేపి, వారిని నశింపజేసినందుకు క్షమాపణ కోరవలసి యుండును. ఎందుకనగా మనమును వారి వలె, ఇంకను వారి కంటే దౌర్భగ్యముగా చెడిపోయి వున్నాము.

ఎవ్వరైనను జీవము గల దేవుని ఆత్మను వారి హృదయాలలో కలిగి యుంటే, వచ్చుచున్న తీర్పు యొక్క ఉగ్రతను గ్రహింతురు. ఎందుకనగా అది లోకమును కొట్టనదై యున్నది. అయితే ఏదో కొంత జరుగనై యున్నదని నీ ఆత్మలో నీవు గ్రహించ వలసి యున్నది. పూర్తి ప్రపంచము చిన్న దేశములైనను, పెద్ద దేశము లైనను వణకుచు, విచారము గలిగి యున్నవి. ఎందుకనగా, కమ్యూనిస్టులు నాస్తికులు, దుష్ట శక్తులు, మారుపడిన మనుష్యుల అబద్ధపు శక్తులు ఒక్క నిమిష మాత్రమున ఈ ప్రపంచమును బూడిదగా మార్చనై యున్నవి. దేవుని యొక్క దీర్ఘ శాంతమును, ఆయన కృపయు వారిని అడ్డగించు చున్నది. ఆయన వారిని అలా చేయనీయడు. మన దానిని గ్రహించి, ఆయన సంఘము పట్ల ఆయన దైవీక చింత

ప్రత్యక్షపరచు చున్నప్పుడు నేనెంతో ఆశ్చర్యపడితిని. గత రాత్రి ఏ విధముగా ఆ గొప్ప బబులోను, దానికి సమీపముగా నుండు, దేవుని కార్యములకు వినినదని పోల్చితినో, మీరును జ్ఞాపకము చేసికొనుడి. పాత నిబంధనలో జరిగిన, గోడ మీది చేవ్రాత వారికి కనబడిన, అదే పరిస్థితిలో మనమున్నాము. అప్పుడు జరిగిన అవే కార్యములు ఇప్పుడు ఈ అమెరికాలో ఏర్పడినవి. మన నీతి అడుగంటి, బలహీనమై పోయినది. మనము మధ్యమును త్రాగుచు స్త్రీని దేవతగా చేయుచున్నాము. అక్షరాల వారు ఆనాడు చేసినట్లే ఈనాడు మనము చేయుట కనుగొనుచున్నాము. సందేహాము లేక మనదినములు లెక్కింపబడినవని ఎరుగుదుము. మనము తూచబడినప్పుడు తక్కువగా కనబడితిమి.

ఎప్పుడైనను, ఎక్కడైనను పాపము ఒకే రకమైనది. నీవు పాపమును చూచుటకు అందముగా ఉండునట్లు సిద్ధపరచినను అది పాపమే. అమెరికా దేశములోని ప్రజల కంటికి ఎంతో అందముగా కనబడునట్లు ప్రతి స్థలములో పాపము చెదరి యున్నది. దుష్ట కార్యముగా త్రాగుడు వచ్చి యుండుటను నేను పలుమార్లు తలంచెదను. నేను బాలుడుగా ఉన్నప్పుడు ఆ త్రాగుడు ''చందమామ ప్రకాశమని'' పిలువబడుటను, పురాతన చార్లీ బార్లీకాన్ అని పిలువబడుటను జ్ఞాపకము చేసికొనుచున్నాను. ఈనాడు అది అందమైన నాజూకు సీసాలలో, చక్కని పేర్లతో, ప్రీతికరమైన రంగులలో ఉన్నప్పటికిని – అది ఆ పురాతన, చెడిపోయిన దయ్యపు సారాయిగా వున్నది. పొగాకును చూడుడి – కొన్ని సంవత్సరముల క్రితము ముసలి నాయనమ్మ పళ్లు నొప్పులు కలుగునప్పుడు పొగాకును ఒక గొట్టమందు బిగించి పొగత్రాగును. ఈనాడు ఆ దయ్యము ఎంత పలుకుబడి కలిగి ఉన్నదో చూడుడి. తల్లులు, కుమార్తెలు కడకు చిన్న పిల్లలు పొగ త్రాగుచున్నారు. ఆ విధముగా చేయుట అలవాటై పోయినది. అంతే. అది ఆలాంటి పాపమే. అది కేవలము మరొక పేరులో దాచబడి యున్నది. ప్రజలు జూదమాడుట నేరము. జూదమాడు కూడికలో కలసికొనునట్లు అపకీర్తి స్థలములకు వెళ్లుట నేరము. అయితే ఇప్పుడు దాని ప్రక్కకు చూడుడి! ఆ స్త్రీ ఆ విధముగా వీధి వెంబడి నడచి వెళ్లుచూ ఆ విడిది వాకిలిని దాటి వెళ్లుటకు బదులు, అందులోకి వెళ్ళు చున్నది. ఆ స్థితిని ఇప్పుడు చూడండి. ఆమె అక్కడకు వెళ్లి త్రాగుచు



చున్నారు. మిమ్ములను ఇచ్చట'' నేను అడుగదలచినదేమనగా ఇది మీ సహోదరుని గురించినదేనని గ్రహించు చున్నారా? లేక ఇది ఒక కూటముగా తలంచు చున్నారా? ఓ! ఆయన తనతో నడచుటకు ఎంత సులభముగా చేసి యున్నాడు.

ఇప్పుడు ఆ తల్లి పక్షిని చూచెదము. అది తన చిన్నపిల్లలను ఏ విధముగా చూచుచున్నదో గమనించుము. అవి చేయు కదలికలను గమనించి చూడుడి. అది వాటి నిమిత్తము అక్కర కలిగి యున్నది. ఆ గూటి నుండి వాటిని పడిపోనివ్వదు. మన పరలోకపు తండ్రి ఏ విధముగా మనలను కాచుచున్నాడో చూడుండి. మిమ్ములను ఆయన పడిపోనివ్వడు. యెహోవా పక్షిరాజు ఆయన యొక్క చిన్న వాటిని కాచు చుండును. ఓ హల్లెలూయా! – ఆయన అలా మనలను కాపాడని యెడల దేవుని శక్తి వలన మన మెడలు విరిగిపోవునని నేను తలంచు చున్నాను. మన హద్దులను ఆయన నియమించి యున్నాడు. ఆయన మనలను గూటిలో ఉంచు చున్నాడు. ఆయన తన గొప్ప రెక్కలను మనపై చాపుచున్నాడు. ఆయన ఇలా చేయునప్పుడు ఏ ఒక్కరూ మనకు హాని చేయలేరు. ఆయన చేతి నుండి మనలను వేరు చేయలేరు. అది ఆయన సొంత గూడై యున్నది. నీవు ఆయన ద్వారా క్రొత్తగా జన్మించినప్పుడు ఎంత నిస్సహాయతలో ఉన్నావో చూడుము. అయితే ఆయన నిన్ను ఎలా కాచు చున్నాడో చూడుము. ఆయన నిన్ను కాచు చుండుటను ఏ నాడు ఆపివేయడు. ఎంత ఆశీర్వాదము.

ఆ చిన్న పిల్లలకు పూర్తిగా రెక్కలు వచ్చు వరకు ఆ తల్లి పక్షి కాచు చుండును. ఆ చిన్న పిల్లలు బాగుగా ఎదిగినవని తలంచినప్పుడు, ఆ పక్షి ఆ గూటిని రేపి వేయును. ఈ కార్యమును, దూరమును చూచు అద్దములతో (Binoculors) నేను చూచినప్పుడు, ఎంతగానో ఆశ్చర్యపడితిని. ఆ తల్లి పక్షి , ఆ గూటి వైపుగా ఎగిరి వచ్చి, తన గొప్ప రెక్కలతో ఆ చిన్న పిట్లలపై బలముగా, గాలిని విసరినప్పుడు, వాటి యందుండు విడిగా వున్న ఈకలన్నియు చెదరి పోవును. ఎందుకనగా ఆ చిన్న పిల్లలు తమ మొదటి ప్రయాణమునకై సిద్ధపడు చున్నవి. ఆ సమయములో ఆ చిన్న పిల్లలు ఏదో జరుగనై యున్నదని గ్రహించును. ఎందుకనగా అవి పక్షిరాజులుగా వున్నవి. ఆ

పిల్లలు, గొప్ప వేగముతో వచ్చు బలముగా వీచు గాలి అనుభూతిని కలిగి యుండును. ఇప్పుడా గూడు కదల్చి వేయబడుటకు సిద్ధముగా ఉన్నది.

అప్పుడా తల్లి ఒక రకమైన ఈల వేయుచు తన రెక్కలను విరచును. అప్పుడా చిన్నపిల్లలు ఆ రెక్కలపై తమ కాళ్లను ఎలా ఉంచాలో ఎరిగి యున్నవి. ఆ పిల్లలు వాటి ముక్కులతో ఆ గట్టి రెక్కలలోని ఈకలను పట్టుకొనును.

అప్పుడా తల్లి పక్షి ఎంతో ఘనముగా ఆ రెక్కలపై నున్న తన పిల్లలను చూచును. అప్పుడది ఆనందముతో నిండినదై గొప్ప ఈల వేయును. ఆ చిన్న పిల్లలు వాటి స్థానమును అవి ఎరిగినవై యున్నవి. ఆ తల్లి పక్షి వాటిని ఎత్తైన స్థలములకు కొనిపోవును. ఆ పక్షి ఎంత ఎత్తుకు వెళ్లగలదో అంత ఎత్తుకు వెళ్లగలదు. అయినను ఆ చిన్న పిల్లలు ఏ విధమైన భయము లేనివై, ఎలాంటి శబ్దమును చేయవు. ఆ పిల్లలు కేవలము ఆ రెక్కలోని ఈకలను గట్టిగా పట్టుకొని అవి వెళ్లవలసిన స్థలములకు వెళ్లి పోవును.

అవి అలా ఆకాశములోనికి వెళ్లు చుండగా, మధ్యాకాశమందు ఆ చిన్న పిల్లలను తన రెక్కల నుండి విదల్చి వేయును. ఆ విధముగా చేయుచు వాటిని విడచి వెళ్లదు గాని, వాటి చుట్టూ తిరుగుచు, వాటిని కాచి యుండును.

అదిగో అక్కడ ఆ చిన్న పిల్లలు గాలిలో తమ రెక్కలను చాచి అలాగే తిరుగు చున్నవి. అవి మొదటి సారిగా, తమ రెక్కలను చాచి ఎగురు చున్నవి. పరిస్థితులు ఎలా ఉన్నప్పటికిని అవి తమ రెక్కలను చాపు చున్నవి. అవి అలా ఎగురుచు, అలసినప్పుడు, ఆ తల్లి పక్షి వాటి క్రిందుగా వచ్చి, వాటిని తన రెక్కలపై కూర్చొన నిచ్చుచు, మరలా ఎత్తునకు వాటిని కొనిపోవు చున్నది. కొన్ని పర్యాయములు ఆ చిన్న పిల్లలను తన కాళ్లతో పట్టుకొని పైకి తీసికొని పోవును. ఆ పిల్లలు ఎంతో ధైర్యముగా ఉన్నవి. ఎందుకనగా అవి తమ స్వొంత బలముపై ఆధారపడుట లేదు. అయితే ఎల్లప్పుడు వాటిని కాచి యుండు వాటి తల్లి పక్షి పైనే ఆధారపడి యున్నవి. అవి కేవలము పురాతనమైన ఏబదియవ దినపు పెంతెకోస్తును కలిగి యున్నవి.



ఆదుకొనును. నీ సంఘమునో లేక నీ సహవాసమునో, విడచి వెళ్లుమని చెప్పుట లేదు గాని యెహెూవా రెక్కలకు దాటి ఎత్తునకు రమ్మను చున్నాను. నీ సంస్థ అను గూటి నుండి ఇంతవరకు నీవు వెలుపలకు రాని పక్షమున, ఆయన విశాల రాజ్యము లోనికి వెళ్లుటకు ఇదియే అనుకూల సమయమై యున్నది. ఆయన నీ కొరకు కలిగియున్న దంతటిని తెలిసికొనుటకు ఇదియే సమయము. ఆయన రాజ్యమందు సమస్తమును ఉన్నది. ఒక సాధారణ సంఘ సభ్యుడిగా ఉండుట కంటెను, స్నేహితుడా! అది అధికమైనది.

పక్షిరాజు తన గూడును రేపినట్లు దేవుడును తన సంఘమును అదే విధముగా చేయువాడై యున్నాడు. మనమందరము వేరైన ఒక్కదానిపై స్థిరపరచుకొన్నప్పుడు దేవుడు ఆ గూటిని రేపెను. ఆయన మార్టిన్ లూథర్‌ను క్యాతలిజం నుండి తెచ్చెను. వారు తరువాత దానితో అతుకుకొనిపోయిరి. అప్పుడాయన ఆ గూటిని రేపి జాన్ వెస్లీని పంపెను. ఆ తరువాత వారు దానితో అతుకుకొని పోయినప్పుడు ఆయన ఫిన్నెను పంపెను. ఇప్పుడు మరలా గూటిని రేపు సమయమై యున్నది. మరలా మనము వాటితో స్థిరపడి పోయాము.

ఆయన శక్తిగల బలమైన గాలిని పంపి వదలుగా వున్న ఈకలన్నింటిని ఊది వేసెను. నీవు ప్రభువు కొరకు ఒంటరిగా ఎగిరిపోవునప్పుడు నీలో వదలు ఈకలు ఉండ రాదు. దేవుడు బలమై దూసుకుపోవు గాలిని పంపి ఆ గూటిని రేపి వేయును. అది పెంతెకోస్తు దినమున ఆయన చేసినట్లే జరుగును. పురాతన వదలు ఈకలన్నియు ఎగిరి పోవును. ఆయన పెంతెకోస్తు ఉజ్జీవమును పంపి ఆ గూటిని కదలించి వేయును. కదలించు కాలము వచ్చుచుండుటను మీరు చూచునప్పుడు పక్షిరాజులు ఒక ఆశీర్వాదమునకై సిద్ధపడును. దేని కొరకో సంఘము సిద్ధపడును.

వాక్యములోని దేవుని వాగ్దానపు రెక్కలపై మనలను ఉంచుకొందము. విశ్వాసము ద్వారా పరిశుద్ధాత్మ మనలను పైకి ఎత్తనియ్యుడి. ఆమేన్.

గత సాయంకాలము "గోడ మీది చేవ్రాత" అను అంశముపై మాట్లాడుటకు నా హృదయములో ప్రేరేపణ కలిగినది. దేవుడు మనలను దీవించు గాక. మాట్లాడుటకు ఆయన నన్ను అభిషేకించు చుండగా, పరిశుద్ధాత్మ ఆ కార్యములను

ఆత్మ వరములను కొని రాలేకపోవుచున్నాడోనని ఆశ్చర్యపడుదువు. అది ఎందుకని నేను ఇప్పుడు చెప్పెదను – దేవుడు వరములను తెచ్చుటకు ఎవరినంటే వారిని వాడుకొనడు. వదులు ఈకలు గల బోధకులు సత్యమును బోధించరు. అది వారికి అవమానము.

దీనిని జ్ఞాపకముంచుకొనండి. ఆ పాత కాలపు కళ్లముల యందు ఆ కోడి పిల్లలతో ఉండుట కంటే మీరు జ్ఞానము కలిగి యుండుట మేలు. ఎందుకనగా ఆ కోడి పిల్లలు పైకి ఎగురుటకు కావలసినంత రెక్కలు వాటికి లేవు. అదే విధమైన శక్తినే పెంతెకోస్తు సంఘములు కలిగి యున్నవి. మీరు దేవునితో కలసి వెళ్లకున్న యెడల దేవుని లోతైన కార్యములను నమ్మలేని ఒక సంఘముగా దౌర్భాగ్య స్థితిలో ఉందురు.

ఈనాడు సంఘము పైకి ఎత్తబడవలసి యున్నది. మనకు తెలియని, మనము చేరుటకు వీలు లేని మండలములకు వెళ్లవలసి యున్నది. కళ్లము నందు నడుచుటతో నిలచి పోవద్దు. పరలోకపు పరిధులలోనికి ఎగిరిపోవుటకు సిద్ధపడుము. ఆయన వాక్యమందు దేవుని గైకొనుము. చిన్న చిన్న సిద్ధాంతములపై ఆధారపడుచు దానిని నీవు చేయలేవు. అవి వదులు ఈకలుగా ఉన్నవి. అగ్నిని మీలో రాత్రి, పగలు మండనిచ్చుచు, దేవుడు మీ దేవుడుగా చేయనివ్వండి. ఆ విధముగా తెలియని పరిధుల లోనికి ఆయనతో ఎగిరిపోనివ్వండి. ఆయన స్వాస్థ్యముపై ఆయన కన్నులు రాత్రింబవళ్లు కాచుచున్నవి. ఆయన చేతుల నుండి ఎవరు దాని తీయలేరు. మీరు ఆయన స్వాస్థ్యమై యున్నారు. దేవునికి స్తోత్రము. లేచి నిలువుము. ఆయన కొరకు లేచి నిలువుము. మనము లేచి నిలచి దేవునిచే మన వదులు ఈకలను సరిచేసికొనిన యెడల ఆకాశముపై నుండి దూసికొని పోవు బలమైన శబ్దము వచ్చినప్పుడు భూసంబంధమైన సంఘమును విడచి వెళ్లిపోదుము.

నీవు పరలోకపు స్థితులకు దేవుని పక్షిరాజుల వలె వెళ్లుటకు ఇష్టపడిన యెడల నీవు ముందుకు రావలసి యున్నది. నీతో రాని యెడల నీ సంఘమును నీవు విడచి పెట్టవలసి యున్నది. నీవు సమస్తమును విడచి ఆయన ప్రక్కకు ఎత్తులకు ఎగిరిపోవలసి యున్నది. అప్పుడు ఆయన తన బలమైన గాలితో నీకు క్రిందుగా వచ్చి నిన్ను



ఆ తల్లి పక్షి ఆ పిల్లలతో క్రిందికి దిగినప్పుడు అవి ఎంతో ఉత్సాహముగా సంతోషించును. ఆ పక్షి తన రెక్కలను చాపి యుండగా ఆ ఈకలను తమ ముక్కుతో పట్టుకొని, రెక్కలపై కూర్చొనును. ఇప్పుడా పక్షి ఆ పిల్లలను అంతకు ముందు అవి ఎరుగని క్రింది (భూమి) భాగములకు వాటిని తెచ్చును. క్రింద వున్న పచ్చని స్థలములకు వాటిని కొనిపోవును. అంతకు ముందు అవి అక్కడ వాటి కాళ్లను ఉంచి ఎరుగవు. ఆ విధముగా అవి ఆ రెక్కల నుండి క్రిందికి ఎగిరి మరియొక ఏబదియవ దినమును కలిగి యుండును. అవి ఎలాంటి భయము లేక యుండును. వాటి తల్లి ఎత్తైయిన కొండ పేటుల యందు కూర్చొని ఆ పిల్లలను జాగ్రత్తగా గమనించుచుండును. ఇతర కీటకములు వాటికి ఏ హానియు చేయకుండునట్లు అది గమనించుచుండును.

ఆ చిన్న పక్షి రాజు పిల్లలు ఆ రెక్కలపై కూర్చొని ఏ విధముగా ఆ ఈకలను పట్టుకొనవలెనని బాగుగా ఎరిగి యున్నవి. దేవుడే వాటికి తెలియజేయును. దేవుని సజీవమైన సంఘము దేవుని వాక్యమును ఎలా పట్టుకొనవలెనో బాగుగా తెలిసి యున్నది. ఆ వాక్యము విడుదల కలిగించు బలమైన గొప్ప రెక్కలుగా ఉన్నవి. ఆ గొప్ప కదలిక ఏర్పడినప్పుడు ప్రతి పరిశుద్ధ వాగ్దానమును గట్టిగా చేపట్టును. ఏలా చేపట్టవలయునని వారు బాగుగా ఎరిగి యున్నారు. ఎందుకనగా వారు పక్షిరాజు స్వభావమును కలిగి యున్నారు.

ఆ తల్లి పక్షి ఘనముగా తన తలను త్రిప్పి దాని రెక్కలపై నున్న దాని పిల్లలను చూచును. దేవుడు చేసిన ప్రతి వాగ్దానమును ఆయన సంఘము ఆ వాక్యమందు పొందుటను ఆయన చూచునప్పుడు దేవుడు ఏమి చేయునని నేను పలుమారు తలంచెదను. దేవుడు ఘనముగా వారి పట్ల నిజమైన ప్రేమతో చూచును.

ఆ దేవుని శరీరములోని ప్రతి సభ్యుడు అతని స్థానమును ఖచ్చితముగా పొందును. సేవకుడు తన స్థానమును పొందును. ప్రవక్త తన స్థానమును పొందును. దేవుడు తన సంఘమును ఆ వాక్యమందు పొందునప్పుడు అది ఏ దినముగా ఉండునో; అక్కడ దేవుని శక్తి బయలుపడుచున్నది. మనము ఆ మార్గమంతటిని ఆ గొప్ప పరిశుద్ధాత్మయైన దేవుని రెక్కలపై వెంబడింతుము.

ఆ పక్షి పైకి వెళ్లను, వెళ్లను ఆ చిన్న పిల్లలు ఏ మాత్రమును కొద్ది శబ్దము గూడ చేయవు. వాటి చిన్న ముక్కులు ఆ ఈకలను పట్టుకొని యుండుట వలన అవి శబ్దము చేయజాలవు. దేవుడు ఆ విధముగా తన సంఘమును గైకొనును. నీవు నిజముగా వాక్యమందు నిలచి యుండిన ఎడల నీవు సణుగుకొనవు. ఆ చిన్న పక్షిరాజు పిల్లల వలె దానిని గట్టిగా చేపట్టుదువు. దేవుడు వాగ్దానము చేసినప్పుడు ఆయన దానిని నిలుపుకొనును. ఆ విధముగనే వాక్యమందు వున్నవారు దానిని చేపట్టి యుందురు.

ఆ తల్లి పక్షి తన పిల్లలను కాచునట్లు క్రీస్తు కూడా మనలను కాచు చుండును. ఆయన ఉన్నత స్థలమందు సర్వోన్నతుని కుడి పార్శ్వమున కూర్చొని యున్నాడు. ప్రజలేమి తలంచినను, ప్రపంచమేమన్నను అదేమి మారదు. కేవలము మంచి సమయమును కలిగి సంతోషించుము. నీవెరుగని కార్యములను దేవుడు నీ కొరకు కలిగి యున్నాడని నీవు తలంచని యెడల, వచ్చి ముందుకు కొనసాగుము.

దేవుడు తన ప్రవక్తలను పక్షిరాజుకు పోల్చుచున్నాడు. పరిశుద్ధాత్మ ప్రవక్తను పరలోకపు వాతావరణపు ఎత్తునకు కొనిపోయి, భవిష్యత్తులో రాబోవు కార్యములను చూపును. ఆయన పాత నిబంధన గ్రంథములోని ''నహూము' ను ఉన్నతమునకు తీసికొని వెళ్లినప్పుడు, అతడు ఈ నాడు మనము కలిగి యున్న వాహనములను (Cars) చూచి అవి ఏ విధముగా ఒకదానికి ఒకటి ఎదురుగా పరుగిడుచున్నవో చూచెను. అప్పుడతడు ఇలా పలికెను – ''వీధులలో రథములు మిక్కిలి తొందరగా పోవుచున్నవి, రాజ మార్గములలో రథములు ఒక దాని మీద ఒకటి పడుచూ పరుగెత్తు చున్నవి. అవి దివిటీల వలె కనబుచున్నవి, మెరపుల వలె అవి పరుగెత్తు చున్నవి. (నహూము 2:4) అపో॥ పౌలు ఉన్నతమునకు కొనిపోబడి ఈ కడవరి దినముల యందు మనుష్యులు ఏ విధముగా ఉందురో దానిని చూచెను – అనురాగ రహితులు, అతి ద్వేషులు, అపవాదకులు, అజితేంద్రియులు, క్రూరులు, సజ్జన ద్వేషులు, ద్రోహులు, మూర్ఖులు, గర్వాంధులు దేవుని కంటె సుఖానుభవము నెక్కువగా ప్రేమించువారు, పైకి భక్తి గల వారి వలె ఉండియు దాని శక్తిని ఆశ్రయించని వారునై యుందురు.'' ( ॥ తిమోతి 3:3–5 ) దేవుని పక్షిరాజుగా పౌలు దేవుని



దానిని నీ యొద్ద నుండి తీసి వేయును. వ్యాధి నిన్ను బాధించునట్లు చేయును. ఎందుకిలాగు చేయుచున్నాడనగా, మీరు సంస్థలలో సుఖముగా ఉండుచు, చేయవలసిన పనిని చేయుట లేదు. ఆయన ఎంత చక్కగా నీ కొరకు గూటిని ఏర్పరచినను, నీ జీవితమంతయు ఆ గూటిలో ఉండుటకు ఆయన ఇష్టపడుట లేదు. నీవు బయటకు వచ్చి, ఆశీర్వదించబడిన దానికన్నను అధికముగా చేయు వాంఛను నీవు కలిగి యుండ వలెనని ఆయన ఎదురు చూచుచున్నాడు. ఆయన కొరకు పని చేయుటకు ఇష్టపడు చున్నాడు. నీవు ఒక పక్షిరాజుగా ఉండుచు తక్కిన పిల్లలను పోషింప వలెనని ఆయన ఇష్టపడు చున్నాడు.

ఒక తల్లి పక్షి తన పిల్లలను మొదటిగా పైకి కొనిపోవుటకు గూటి పైగా వచ్చి వాటిపై నిలబడును. అప్పుడది ఆ పిల్లలపై నుండు వదులు ఈకలను చూచి తన రెక్కలతో గట్టిగా వాటిపై గాలిని విసరును. అలా చేయునప్పుడు ఆ ఈకలు గూటిలో నుండి ఎగిరిపోవును. అతి త్వరలో ఆ పిల్లలలో నుండు ప్రతి వదులు ఈకలు ఎగిరి పోవును. ఈనాడు మన గొప్ప తల్లి పక్షి (యెహోవా) ఆ తల్లి పక్షి స్థానమును పొంది పెంతెకోస్తు గూటిపై వాలి తన గొప్ప రెక్కలతో వదులుగా నుండు ప్రతి ఈకను ఆ సంఘము నుండి ఎగిరిపోవునట్లు చేయుచున్నాడు. ఆ పెంతెకోస్తు సంఘము అనేకములైన వదలు ఈకలతో దేవుని యొద్దకు పోజాలదు. ఎందుకనగా ఈ నాటి నవ నాగరిక లోక సంబంధమైన పెంతెకోస్తు స్త్రీ తన తలవెంట్రుకలను కత్తిరించుకొని, బిగుతు బట్టలను ధరించుకొనుచు, రంగులు పూసికొను చున్నప్పుడు, దానిని చెప్పుటకు వీలులేని స్థితికి ఆ సంఘము వచ్చి యున్నది. ఏమిటా సంగతి? అవి అనేకములైన వదులు ఈ కలేనని మీకు నేను చెప్పుచున్నాను.

ఈ హాలీవుడ్ రీతిలో ప్రసంగించు పురుషులైన మాకు అది అవమానకరము. మీరు ఆ తక్కువ రకపు కార్యములను బోధించుచు క్రిందికి దిగజారి పోవుటకు మీకున్న అనేకములైన వదులు ఈకలే కారణము. టెలివిజన్‌లను చూచు మీరు, ఆర్థర్‌గాడ్ ఫ్రే మరియు ఎల్విస్ ప్రిస్లీ పాడు (నీచరకపు) పాటలను వినుచున్న మీకు ఆ వదులు ఈకలే కారణము. అప్పుడు నీవు ఎందుకు పరిశుద్ధాత్మలో పైకి వెళ్ళలేక పోవుచున్నావని ఆశ్చర్యపడుదువు. సంఘమందు ఎందుకు దేవుడు మరలా

తవ తల్లి పక్షిచే పోషింపబడు చుండినవి. వాటికి ఈ లోకమును గురించి ఏ చింతయు లేదు. అది ఎంతో సంతోషముగా ఆ గూటిలో ఉన్నవి. ఒకగు పరిశుద్ధాత్మను పొంది ప్రపంచమును అగ్నిపై ఉంచ తలంచినట్లున్నది. అతడు ఆ గూటి యందే కాలమంత కేవలము ఆశీర్వాదములపై జీవించలేడు. అదియే ఈ పెంతెకోస్తు వారి స్థితి.

పెంతెకోస్తు పక్షిరాజులైన మీారు వినండి. మీారు ఆ గూటిలో చాలా కాలముగా ఉన్నారు. ఆ గొప్ప పక్షిరాజు తల్లి చేయు దానికి చెవి యొగ్గుడి. అది దిగి వచ్చి తన గొప్ప రెక్కలతో, తన పెద్ద ముక్కుతో ఆ గూటి యందుండు సమస్తమును చక్కపరచి దాని చిన్న పిల్లలలకు సున్నితముగను, విశాలముగను ఉండునట్లు చేయును. ఇప్పుడు అనగా ఆ పిల్లలు పెరిగిన తరువాత, ఆ గొఱ్ఱె చర్మమును, కుందేటి బొచ్చును. తీసివేసి ఆ గూటిని రేపి ఆ పిల్లలు కూర్చొన లేని స్థితికి తెచ్చును. అవి అలా ఒక కొమ్మపై కూర్చొనును. లేక ఒక రాతిపై నిలబడును.

నీ ద్వారా ఏదో చేయుటకు దేవుడు ఇష్టపడుచున్నాడని నీకు తెలియునా? మనలో అనేకులకు అది సంభవించినది. సున్నితమైన రెక్కల ఈకల వలె ఉన్న సంఘములలో మనకున్న మెత్తలను లాగి వేయును. ఆ ఈకలన్నింటిని ఊది వేయును. త్వరలో మనకు అతి కష్టతరమైన స్థితి ఏర్పడును. ఎప్పుడైనను పెంతెకోస్తు సంఘము క్లిష్ట పరిస్థితులలో ఉండినదనగా అది ఇప్పుడే, ఈ కాలమందే! నిజముగా మనము మన గూళ్లను మెత్తలుగా చేసికొన్నాము. ఓ! అది నిజము! అయితే దేవుడేమి చేయుచున్నాడో చూడుము. ఆయన మన గూళ్లను రేపు చున్నాడు. నిజముగా ఆయన వాటిని అసౌకర్యముగా చేయుచున్నాడు. దీనిని ఎందుకాయన అలా చేయుచున్నాడు? నీ సంస్థలను విడచి నీకై నీవు వెలుపలకు వెళ్లిపోవాలని ఆయన ఇష్టపడు చున్నాడు. ఆ చిన్న పిల్లలను, ఆ తల్లి పక్షి తన గూడును రేపుట ద్వారా ఆ గూటిలో ఉండుటను ఏలాగు ఇష్టపడుట లేదో ఆ విధముగా చేయుచు, వారికి సంబంధించిన ఆకాశపు ఎత్తులకు ఎగిరిపోవునట్లు చేయుచున్నది.

మనము వెలుపలకు వచ్చి ఆయన కొరకు నిలబడుటకు ఇష్టపడునట్లు చేయు చుండు మార్గములను దేవుడు అనేకములను కలిగి యున్నాడు. నీవు ప్రేమించిన



పరిణామము లోనికి వెళ్లి, దీనంతటిని చూచి, దానిని గురించి మనలను హెచ్చరించుటకు తిరిగి వచ్చెను. ఓ, దేవునికి స్తోత్రము.

పక్షి రాజులును, ప్రవక్తలును నేను తలంచినప్పుడు, భూమి యందుండు పేద కోడి పిల్లలతో పోల్చినప్పుడు వారు ఎంతో ఎత్తునకు ఎగిరిపోవు చున్నారు. భూమిపై నుండు కోడి పిల్లల వలె, తన పిల్లలు ఉండకూడదని పక్షిరాజు నిర్ణయించినది. అది దానినే చూచును! ఆ కోడి పిల్ల, మీా యొక్క సంస్థలోని సహోదరుడు కావచ్చు. అతడు పరలోక సంగతులు ఏవియు ఎరుగడు. ఎందుకనగా అతడెప్పుడు అక్కడికి వెళ్లి యుండలేదు. ఆ పురాతన పెరటుల యందుండు కోడి పిల్లలు వాటి గూటిలో చేరి "దైవీక స్వస్థత అనునది ఏదియు లేదు. భాషలు మాట్లాడుట అనునది ఏదియు లేదు. పరిశుద్ధాత్మ బాప్తిస్మమనునది అసలే లేదు" అని అక్కడ చేరి కూస్తు వున్నవి. మంచిది. అతని కెలా తెలియును? అతడు ఎన్నడును ఆ పెరటును విడచి బయటకు వచ్చిన వాడు కాడు. అతడెప్పుడును దేవుని ఆత్మీయ ఎత్తులలో ఉన్న నీలి ఆకాశములను చూచి యుండలేదు.

పక్షిరాజు వలె కోడియు ఒక పక్షిగా ఉన్నది. అయితే కోడికి పరలోకపు వాతావరణమును గురించి ఏదియు తెలియదు. పక్షిరాజును గురించి ఏదియు తెలియదు. పక్షిరాజును గురించి మాట్లాడునప్పుడు, ఒక వ్యవసాయదారుడు ఒకప్పుడు పక్షిరాజు గ్రుడ్డును కోడి క్రింద పొదుగుటకు గాను ఉంచిన సంగతి జ్ఞాపకమునకు వచ్చుచున్నది. అది పొదిగి పిల్లలు చేసినప్పుడు, ఆ పక్షిరాజు పిల్లను చూచుటకు చాలా వింతగా ఉండినది. తక్కిన కోడి పిల్లలు ఆ చెత్తను కెలుకుచున్నప్పుడు ఆ పక్షిరాజు పిల్లకు అది అర్థము కాలేదు. ఎందుకనగా అది వ్యత్యాసమైన జీవి. నేను భావించునదేదో మీారు గ్రహించి యుందురని నమ్ముచున్నాను. అదేమో వాటిని గమనించుచున్నదే గాని ఏమి చేయుటకు దానికి తోచడము లేదు. అవేమో దానిని వేరు పరచాయి. ఎందుకనగా అది వ్యత్యాసముగా ఉన్నది.

ఆ ముసలి కోడి తన పిల్లలను ఆహారమునకు పిలచునప్పుడు, అవి అన్నియు కూత వేయుచు వచ్చుచున్నవి గాని, ఆ పక్షిరాజు పిల్లకు ఆ కూత అర్థము కావడము

కాదు. తక్కువ వారు వచ్చుచున్నప్పుడు అతడు రాలేకపోవుచున్నాడు. ఎందుకనగా ఆ శబ్దము అతనికి అర్థము కాలేదు. నేను అధికముగా చెప్పబోవుట లేదు. నేను దేనిని గురించి మాట్లాడుచున్నానో మీకు తెలియుననని నేను నమ్ముచున్నాను.

ఒక క్రొత్తగా జన్మించిన దేవుని బిడ్డ లోకస్తుల వలె ఉండడు. వారేమో మేము ఒక సంఘమునకు చెందిన వారము అని చెప్పెదరు. అయితే మీకా శబ్దము అర్థము కాదు. ఎందుకనగా మీరు ఒక పక్షిరాజుగా జన్మించి యున్నారు. దేవుడు తన వారిని ఎరుగును.

ఆ విధముగా ఒక రోజు అవి అలాగు కళ్లములో ఉన్నప్పుడు ఆ స్థలమునకు పైగా ఆ పక్షి రాజు తల్లి ఎగురుట తటస్థపడినది. అది ఆలాగు ఎగురుచున్నప్పుడు దాని గొప్ప రెక్కలు నీడ ఆ కళ్లమునంతయు మూసివేసినది. అప్పుడది క్రిందికి చూచి, తన స్వంత పిల్లను కనుగొన్నది. అప్పుడా పక్షి తన పిల్లను చూచి మూల్గినది. అది ఆ విధముగా చేయుచున్నప్పుడు ఆ చిన్న పక్షి తన తలను పైకెత్తి (పైకి) చూచుటకు ప్రారంభించినది. ఆ చిన్న పక్షి అలా చూచినప్పుడు దాని తల్లి, "నీవు కోడి పిల్లవు కావు. పైకి వచ్చి వేయుము. నీవు ఆ స్థలమునకు సంబంధించిన దానవు కావు. నీవు నా దానవు." అని అరచినది.

ఆ చిన్న పక్షికి ఏమి చేయుటకు పాలు పోవడము లేదు. ఎందుకనగా ఇంత కాలము ఈ శబ్దమునే అది కోరు చుండినది. ఎంతో కాలముగా సంస్థలను కోళ్ల పాకలలో తిరుగు పక్షి రాజు పిల్లలు నా స్వరమును వినుచున్నవి. ఆయన మిమ్ములను 'మీరు నావరని" పిలచు చున్నాడని నేను నమ్ముచున్నాను.

ఆ పక్షి ఆ పిల్లను పిలచి ఇలా అన్నది "మొదటిగా నీవు పైకి ఎగురుము. ఆ విధముగా ఎగురుచు రెక్కలను చాపుము." అది అలా చెప్పినప్పుడు ఆ పిల్ల మొదటిగా ఎగిరి తన రెక్కలను చాచినది. అలా ఎగురుచూ నేను ఇకపై ఈ భూమికి సంబంధించినదానను కాను అని గ్రహించినది. ఎందుకనగా ఇప్పుడది కళ్లము యొక్క దూలముపై కూర్చొని యున్నది. అప్పుడా పక్షిరాజు "కుమారుడా ఇంకను పైకి రమ్ము, ఇంక కొద్దిగా ఎగురుము. నేను నా రెక్కలపై తీసికొనిపోదును" అని చెప్పుచున్నది.



దేవుని యొక్క సజీవ సంఘము సంస్థల నుండి ఎగిరి పోవుటకు కావలసినదేమి, అన్ని ఇసముల (Isms) నుండి తన్ను తాను తెంపుకోవలసి యున్నది. గూడును రేపు కాలము వచ్చుచున్నది. అయితే మనకు మరొక దాటుడు (Tump) కా[illegible] యున్నది. మనము కళ్లపు దూలములకు చేరుకున్నాము. అయితే మనము విడుదల పొంది ఆయన రెక్కల మీదుగా మొదటి ప్రయాణముగా వెళ్లిపోవలసి యున్నది.

జీవితపు అన్ని రకముల ప్రయాణములలో దేవుడు తనకు పిల్లలను కలిగి యున్నందులకు నేను ఎంతో సంతోషించు చున్నాను. వారు యేసు క్రీస్తు శక్తితో ఉన్న సువార్తను వినినప్పుడు, అది ఆయన స్వరమని వారు గ్రహించిరి.

నేను గొప్ప సంస్థల సిరస్సుల వెనుక వంగిపోయి వుంటిని. కాని ఒకనాడు పై నుండి వచ్చు ఒక స్వరమును వింటిని. అది సంస్థల శిఖరాగ్రముల నుండి కాదు. ప్రెస్బిటర్ల నుండియు కాదు, డీకన్ బోర్డుల నుండియు కాదు. లేక ఒక పెద్ద బిషప్ నుండియు కాదు. పరలోకము నుండి ఒక కేకను వింటిని. అది నా హృదయమునకు ఎంతో ఉత్సాహమును కలుగ జేసినది.

ఈ కళ్లముల యందుండు కోడి పిల్లలతో వచ్చిన తొందర ఏదనగా అవి ఎటువంటి ఆహారమునకై కూత లిడుచున్నవో వాటికి తెలియడము లేదు. అవి పక్షిరాజులు కావు. అవి ఆ పాతదైన కళ్లమునకు సంబంధించిన కోడి పిల్లలై యున్నవి. అవి దేవుని శక్తి పరీక్షకు నిలువ లేవు. వారు పరిశుద్ధాత్మ ద్వారా ఆశీర్వదించబడుటయో లేక స్వస్థపరచబడుటయు జరుగదు. వారు ఆత్మలో నాట్య మాడలేరు లేక ఆత్మ యందు కన్నీరు కార్చరు. అయితే పక్షిరాజుకు ఇవన్నియు ఉన్నవి. అతడు పరలోక రాజ్యములకు పైపైకి ఎగిరిపోగలడు.

పెంతెకోస్తు ప్రజలైన మీకు ఇక్కడ ఒక సందేశమును ఇచ్చుటకు ఇష్టపడు చున్నాను. అది ఎంతో సామాన్యమైన సత్యము. దానిని మరొక పక్షిరాజు పాఠములో తెచ్చెదను. ఆ తల్లి పక్షి చాలా తెలివైనది. తన పిల్లలు కాలమంతయు ఆ గూటి యందే జీవించలేవని ఎరిగి యున్నది. ఆ పిల్లలు తమకు తాముగా వెలుపలకు వచ్చి కష్టపడి పనిచేయవలసి యున్నది. ఆ పిల్లలు మృదువైన గొఱ్ఱె చర్మముపై తిరుగుచు,